**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



నిరంతర వార్తా ప్రవాహం

RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:343 | బుధవారం , జూలై 16, 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం: సీఎం చంద్రబాబు



»దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు అందించిన సేవలను చంద్రబాబు కొనియాడారు.

»ఆర్థిక సంస్కరణలు అంటే పీవీనే గుర్తుకొస్తారని చెప్పారు.

»లైసెన్స్ రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు.

»1990లలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నప్పుడు పీవీ అమలు చేసిన విధానాలు గేమ్ ఛేంజర్గా మారాయి.

»పీవీ కృషి వల్లే ఐటీ విప్లవం వచ్చిందని తెలిపారు.

దిల్లీ: మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గొప్ప రాజనీతిజ్ఞుడని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఉమ్మడి ఏపీ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ఉందని చెప్పారు. 17 భాషలు నేర్చుకున్న పీవీ.. ప్రధాని, కేంద్రమంత్రి, సీఎంగా సేవలందించారని గుర్తుచేశారు. దిల్లీలో నిర్వహించిన లెక్చర్ సిరీస్ ఆరో ఎడిషన్ కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. 'లైఫ్ అండ్ లెగసీ ఆఫ్ పీవీ' అంశంపై ఆయన మాట్లాడారు. "దేశానికి అనేక రంగాల్లో పీవీ నరసింహారావు సేవలందించారు. ఆర్థిక సంస్కరణలు అంటే గుర్తొచ్చేది ఆయనే. లైసెన్స్‌రాజ్ నిబంధనల నుంచి దేశాన్ని బయటకు తెచ్చారు. 1990ల్లో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. సరైన విధానాలు లేక అస్తవ్యస్తంగా ఉండేది. ఆ సమయంలో పీవీ మంచి విధానాలను అమలు చేశారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ఆర్థిక సంస్కరణలు కొత్తరూపు సంతరించుకుని గేమ్ ఛేంజర్‌గా మారాయి. పీవీ నరసింహారావు కృషితోనే ఐటీ విప్లవం వచ్చింది. మైనారిటీ ప్రభుత్వంలోనూ పీవీ చాలా లౌక్యంగా వ్యవహరించారు. పీవీ తెచ్చిన సంస్కరణలను వాజ్‌పేయీ కొనసాగించారు. వాజ్‌పేయీ హయాంలో హైవేలు, విమానాశ్రయాలు, పోర్టులు వచ్చాయి. 2014లో మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చారు. మోదీ హయాంలో భారత్ పేరు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతోంది. అనేక దేశాలతో ఆయన మంచి సంబంధాలు కొనసాగిస్తున్నారు. సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్ పేరుతో ముందుకెళ్తున్నాం" అని చంద్రబాబు అన్నారు.




# ఏలూరు జిల్లాలో పర్యటక అభివృద్ధికి చర్యలు

»రోడ్ల నిర్మాణం: పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల నుంచి నిధులు తీసుకువచ్చి రోడ్లు నిర్మిస్తామని మంత్రి తెలిపారు.

»పర్యాటక అభివృద్ధి: పోలవరం, కొల్లేరులను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు.

ఏలూరు: ఏలూరు జిల్లాలో అద్భుతమైన వనరులు ఉన్నాయని, మౌలిక వసతులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఏలూరు కలెక్టరేట్‌లో అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంజాయతీరాజ్, ఆర్అండ్‌బీ శాఖల నుంచి నిధులు తీసుకొచ్చి రోడ్లు నిర్మిస్తామని చెప్పారు. పోలవరం, కొల్లేరును పర్యటకంగా అభివృద్ధి చేసేందుకు అవకాశముందన్నారు. జిల్లాల్లో పర్యటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు మరిన్ని కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# జీనోమ్ వ్యాలీ తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చింది





»ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి షామీర్‌పేటలోని జీనోమ్ వ్యాలీలో పర్యటించారు.

»ఆయన ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు.

»ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్‌తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

»తెలంగాణకు జీనోమ్ వ్యాలీ పరిశ్రమలు గుర్తింపు తెచ్చాయి.

»దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33% జీనోమ్ వ్యాలీ నుంచే జరుగుతోంది.

»కోవిడ్ సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేసి ప్రపంచ దేశాలకు సరఫరా చేశారు.



హైదరాబాద్:
శామీర్‌పేట జీనోమ్‌వ్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఐకోర్ బయోలాజిక్స్ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు, వివేక్, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు."జీనోమ్ వ్యాలీలోని పరిశ్రమలు తెలంగాణకే గుర్తింపును తీసుకొచ్చాయి. దేశంలోని వ్యాక్సిన్ల ఉత్పత్తిలో 33 శాతం కేవలం జీనోమ్ వ్యాలీ నుంచే ఉత్పత్తి చేస్తున్నాం. ప్రపంచాన్ని కోవిడ్ భయపెడుతున్న సమయంలో ఇక్కడి నుంచే వ్యాక్సిన్లు తయారు చేశాం. ప్రపంచ దేశాలకు సరఫరా చేయగలిగాం" అని సీఎం అన్నారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. జీనోమ్‌వ్యాలీ ఆసియా ఖండంలోనే ప్రత్యేకమైందిగా గుర్తింపు పొందిదన్నారు. జీవ శాస్త్రాల అభివృద్ధికి అవసరమైన ఎకో సిస్టమ్ హైదరాబాద్‌లో ఉందన్నారు.

## సీఎంల భేటీలో బనకచర్లపై చర్చ అవసరం లేదు: కేంద్రానికి తెలంగాణ లేఖ

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై చర్చించేందుకు కేంద్ర జలశక్తి శాఖ నుంచి తెలుగు రాష్ట్రాల సీఎంలకు పిలుపు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. ఏపీ ఇచ్చిన బనకచర్ల అజెండాపై అభ్యంతరం తెలిపింది.

2 లో



## శ్రీశైలం గేట్లు మూసివేశారు : పై నుంచి తగ్గిపోయిన వరద

శ్రీశైలం జలాశయానికి కొనసాగిన వరద ప్రవాహం కాస్త తగ్గింది. ఎగువ నుండి వరద ప్రవాహం తగ్గడంతో.. ప్రాజెక్టు అధికారులు గేట్లు మూసివేశారు. కొన్ని రోజులుగా ఎన్నడూ లేని విధంగా కొన్ని రోజులుగా శ్రీశైలం జలాశయానికి వరద వచ్చి..

2 లో

# సంపాదకీయం

## జన, కుల గణనలో కీలకాంశాలు

సుదీర్ఘ జాప్యం, అనిశ్చితి అనంతరం ఎట్టకేలకు 2027లో జాతీయ జనాభా లెక్కల సేకరణ కోసం భారత రిజిస్ట్రార్ జనరల్ నోటిఫికేషన్ జారీ చేశారు. రాబోయే ఈ జనగణనలో ప్రధాన మార్పు ఏమిటంటే కులగణనను చేర్చాలని నిర్ణయించడం. కులగణనను అధికార బిజెపి, దాని సైద్ధాంతిక మాతృసంస్థ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) చాలా కాలంగా వ్యతిరేకిస్తున్నాయి. సామాజిక న్యాయం కోసమే ఈ చర్య తీసుకోవడం జరిగిందని ఇప్పుడు బిజెపి ప్రతినిధి చెబుతున్నప్పటికీ ఈ నిర్ణయం వెనుక సూత్రబద్ధమైన నిబద్ధత కంటే రాజకీయ ఉద్దేశాలు ఉన్నాయని అర్థమవుతోంది.

కోవిడ్-19 మహమ్మారి కారణంగా జనాభా లెక్కల సేకరణ ఆలస్యమైనప్పటికీ ఆ తర్వాత దానిని చేపట్టడంలో బిజెపి పెద్దగా ఆసక్తి చూపలేదు. బహుశా నియోజకవర్గాల పునర్విభజనను త్వరగా జరపాలని భావించి ఉండవచ్చు. రాజ్యాంగం ప్రకారం 2026 తర్వాత చేపట్టే తొలి జనగణన ఆధారంగా పునర్విభజన ప్రక్రియను నిర్వహించాల్సి ఉంటుంది. 2026కు ముందు జనాభా లెక్కల సేకరణ జరిపితే పునర్విభజనను చేపట్టడం సాధ్యపడదు. ఇప్పుడు 2027లో జనగణన జరపాలని నిర్ణయించినందున వెంటనే పునర్విభజన కసరత్తుకు శ్రీకారం చుట్టబోతున్నారు.

కులగణన చేపట్టాలన్న డిమాండ్లను బిజెపి నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉంది. కులాల వారీగా లెక్కల సేకరణను వ్యతిరేకించాలని తాము విధానపరమైన నిర్ణయం తీసుకున్నట్లు 2021లో లోక్‌సభకు కేంద్రం తెలియజేసింది. సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో కూడా ఇదే వైఖరిని పునరుద్ఘాటించింది. ప్రధానమంత్రి స్వయంగా లోక్‌సభ ఎన్నికలకు ముందు 2023లో చేసిన ప్రసంగంలో కుల విభజనను తక్కువ చేసి మాట్లాడారు. భారతదేశంలో కేవలం నాలుగు కులాలు%ఔ%మహిళలు, యువత, రైతులు, పేదలు%ఔ%మాత్రమే ఉన్నాయని ఆయన ప్రకటించారు.

కులగణన విషయంలో బిజెపి దీర్ఘకాలిక వ్యతిరేకత దాని భావజాలంలోనే ఉంది. కులగణనను సంఘ్‌పరివార్ ఎప్పుడూ అనుమానంగానే చూస్తోంది. అది హిందూ సమాజంలోని తీవ్ర అసమానతలను బయటపెడుతుందని, తాము హిందూత్వ ద్వారా కోరుకున్న ఐక్యతను దెబ్బతీస్తుందని భయపడింది. అయితే వాస్తవానికి కుల గణాంకాలు అట్టడుగు వర్గాల స్వరాన్ని పెంచుతాయని, వనరులను మరింత సమానంగా పంపిణీ చేయాలని ఆ వర్గాలు డిమాండ్ చేస్తాయని, బిజెపి-ఆర్ఎస్ఎస్ మత సమీకరణ వ్యూహాన్ని సవాలు చేస్తాయని సంఘ్‌పరివార్ ఆందోళన చెందుతోంది.

రాజకీయ యూటర్న్

అయినప్పటికీ బిజెపి తన వైఖరిని మార్చుకుంది. 2024 ఎన్నికలలో ఎదురైన పరాజయాలు, ఓబీసీ ఓటర్లలో పడిపోతున్న మద్దతును దృష్టిలో పెట్టుకొని 2027 జనగణనలో కులాల వారీ సమాచారాన్ని సేకరిస్తామని ప్రకటించింది. ఇది రాజకీయ ప్రేరేపిత మార్పుగా కన్పిస్తోంది. కులగణనను ప్రతిపక్ష పార్టీలు రాజకీయం చేస్తున్నాయని విమర్శిస్తున్న బిజెపి, వారి ప్రభావాన్ని తటస్థం చేసేందుకు వాటి డిమాండ్‌నే అందిపుచ్చుకుంది. ఆర్ఎస్ఎస్ సైతం సానుకూల వైఖరి ప్రదర్శించింది. ఎన్నికల ప్రయోజనాల కోసం ఉపయోగించనంత వరకూ కులాల సమాచారాన్ని సంక్షేమ ప్రయోజనాల కోసం వాడుకోవచ్చునని ఆర్ఎస్ఎస్‌కు చెందిన ప్రముఖ ప్రతినిధి ఒకరు తెలిపారు.

చాలా కాలంగా కుల ఆధారిత సమాచారం అందుబాటులో లేకపోవడానికి కాంగ్రెస్ కూడా బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఆ పార్టీ కులగణనను నిర్వహించలేదు లేదా మండల్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయలేదు. 2011లో సామాజిక-ఆర్థిక కులగణన (ఎస్.ఇ.సి.సి)ను చేపట్టింది కానీ దానిని ఉద్దేశపూర్వకంగానే సార్వత్రిక గణన నుండి వేరుచేసింది. ఆ తర్వాత కచ్చితత్వం లోపించిందంటూ కులగణనను పక్కన పెట్టింది. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎస్.ఇ.సి.సి డేటాను పూర్తిగా పక్కన పెట్టింది. దీంతో ఈ ప్రక్రియ కోసం ఖర్చు చేసిన రూ.5,000 కోట్ల ప్రజాధనం వృథా అయింది.

భారతదేశంలో కులగణనకు సుదీర్ఘమైన, విభిన్నమైన చరిత్ర ఉంది. 1881 నుండి 1941 వరకూ జనాభా లెక్కల సేకరణలో కులాల సమాచారాన్ని కూడా తీసుకునే వారు. స్వాతంత్ర్యానంతరం దీనికి స్వస్తి చెప్పారు. ఇకపై జనాభా లెక్కల సేకరణలో కుల ప్రస్తావన ఉండబోదని 1950లో వల్లభ్‌భాయ్ పటేల్ ప్రకటించారు. కుల సమాచార సేకరణను తిరిగి ప్రారంభించాలని 1953లో కాకా కాలేల్కర్ నేతృత్వంలోని వెనుకబడిన తరగతుల మొదటి కమిషన్, ఆ తర్వాత 1980లో మండల్ కమిషన్ ప్రభుత్వాన్ని కోరాయి. కచ్చితమైన సంఖ్య లేనిపక్షంలో రిజర్వేషన్లు, సంక్షేమ విధానాలు లోపభూయిష్టంగా ఉంటాయిని వాదించాయి. అయినప్పటికీ ఆ తర్వాత కేంద్రంలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు ఈ సిఫార్సులను పట్టించుకోలేదు. రాబోయే జనగణనలో కులాల సమాచారాన్ని సేకరించాలని 2021లో వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ మరోసారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జాతీయ స్థాయిలో కులాల సమాచారం లేకపోవడంతో అనేక రాష్ట్రాలు సొంతగా కుల సర్వేలు ప్రారంభించాయి. స్వతంత్ర భారత చరిత్రలో తొలిసారి 1968లో కేరళలో ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సమగ్ర, శాస్త్రీయ పద్ధతిలో కుల వివరాల సేకరణ కోసం కులాలు, వర్గాలపై సామాజిక-ఆర్థిక సర్వే చేపట్టింది. రాష్ట్ర జనాభాలో ఓబీసీలు, అత్యంత వెనుకబడిన తరగతుల వారు 63 శాతానికి పైగా ఉన్నారని 2023లో బీహార్‌లో నిర్వహించిన కుల సర్వే తేల్చింది. దీంతో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను ఆ రాష్ట్ర ప్రభుత్వం 50 నుండి 65 శాతానికి పెంచింది. అయితే కోర్టు వివాదం కారణంగా దాని అమలు ఆగిపోయింది. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం 2024లో కుల సర్వే నిర్వహించి విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలలో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ బిల్లును ఆమోదించింది. రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూలులో చేర్చడం కోసం దానిని పంపింది. కర్ణాటక సైతం తన సామాజిక-ఆర్థిక, విద్యా సర్వే ద్వారా చర్యలు చేపట్టింది. అయితే రాజకీయ అనిశ్చితులు, డేటా చెల్లుబాటుపై ఆందోళనల నేపథ్యంలో ఆ నివేదికను ఇంకా ప్రచురించలేదు.

రాష్ట్రాలవారీగా జరిగిన కుల సర్వేలు, వివిధ వర్గాల నుంచి పెరుగుతున్న డిమాండ్లు, వాటి తక్షణ రాజకీయ ప్రయోజనాల రీత్యా కులాల వారీగా లెక్కలు సేకరించడానికి బిజెపి అంగీకరించాల్సి వచ్చింది.

2027 జనగణన రెండు దశలుగా జరుగుతుంది. 2026 అక్టోబరులో ప్రారంభమయ్యే తొలి దశలో మంచు కురిసే ప్రాంతాలలో జనగణన చేపడతారు. 2027 మార్చి 1న రెండో దశ ప్రారంభమవుతుంది. దీనిలో దేశంలోని మిగిలిన ప్రాంతాలలో జనాభా లెక్కలను సేకరిస్తారు. జనగణనలో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది గృహాలను లెక్కించడం, గృహాల గణన. ఆ తర్వాత జనాభా లెక్కలు సేకరిస్తారు. మొదటిసారిగా జనగణనను పూర్తిగా డిజిటలీకరణ చేస్తున్నారు. మొబైల్ యాప్స్, స్వీయ గణన, రియల్-టైమ్

## ఇన్‌ఫ్లూయెన్సర్‌తో వివాహేతర సంబంధాన్ని వదలని సృజన్.. అందుకే డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య



హసన్‌పర్తి: సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌తో వివాహేతర సంబంధాన్ని వదిలిపెట్టబోనని భర్త తేల్చిచెప్పడంతోనే డెంటిస్ట్ ప్రత్యూష ఆత్మహత్యకు పాల్పడినట్లు కాజీపేట పోలీసులు తెలిపారు. నిందితులైన ప్రత్యూష భర్త సృజన్, ఆయన తల్లిదండ్రులు, సృజన్‌తో వివాహేతర సంబంధం పెట్టుకున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను అరెస్టు చేసినట్లు వెల్లడించారు. ఈ కేసు వివరాలను ఏసీపీ పి.ప్రశాంత్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.

ప్రత్యూష-సృజన్ దంపతులకు ఇద్దరు కుమార్తెలున్నారు. వీరి కుటుంబం హసన్‌పర్తిలోని కాకతీయ వింటేజ్ విల్లాస్‌లో స్థిరపడింది. కొన్నాళ్ల క్రితం ఓ ప్రైవేటు ఆస్పత్రి పబ్లిసిటీ కోసం యాజమాన్యం సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్‌ను పిలిపించారు. ఆమెతో సృజన్‌కు ఏర్పడిన పరిచయం వివాహేతర సంబంధానికి దారి తీసింది. అప్పటి నుంచి కుటుంబాన్ని పట్టించుకోని సృజన్.. భార్యను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడు. శ్రుతిని వదిలిపెట్టలేనని తేల్చి చెప్పాడు. భర్తతోపాటు అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ వేధింపులకు గురిచేస్తున్నారు. ఈ క్రమంలోనే ఈనెల 13న సృజన్, ప్రత్యూష మధ్య గొడవ జరిగింది. వివాహేతర సంబంధాన్ని వదిలేయాలని ఎంత చెప్పినా భర్త తన మాట వినకపోవడంతో మనస్తాపానికి గురైన ప్రత్యూష.. అదే రోజు సాయంత్రం గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.

భార్య ఎంతసేపటికీ గది నుంచి బయటకు రాకపోవడంతో సృజన్ కిటికీ నుంచి చూడగా.. ప్రత్యూష ఉరివేసుకోవడం కనిపించింది. వెంటనే తన స్నేహితులకు సమాచారం అందించిన సృజన్.. వారి సాయంతో ప్రత్యూషను ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధరించారు. ఈ ఘటనపై హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యూష తల్లి సోమవారం ఫిర్యాదు చేశారు. ప్రత్యూష మరణించడంతో భర్త సృజన్, అత్తమామలు, ఇన్‌ఫ్లూయెన్సర్ పోలీసుల కంట కనిపించకుండా తప్పించుకొని తిరిగారు. కాకతీయ వింటేజ్ విల్లాస్ వద్ద పోలీసులు గస్తీ కాస్తున్న విషయం తెలియక మంగళవారం ఉదయం ఆ నలుగురు కారులో అక్కడికి చేరుకున్నారు. దీంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## పార్లమెంట్ సమావేశాలు.. కాంగ్రెస్ వ్యూహాత్మక భేటీ

దిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశంలో కేంద్రాన్ని ఇరకాటంలో పెట్టేందుకు ప్రతిపక్ష



కాంగ్రెస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి, బిహార్‌లో ఓటరు జాబితా సమగ్ర సవరణ, జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించడం, దేశవ్యాప్తంగా మహిళలపై చోటు చేసుకుంటున్న దారుణాలను పార్లమెంట్ ఉభయభల్లో లేవనెత్తేందుకు సిద్ధమవుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన వ్యూహాత్మక సమావేశంలో నిర్ణయించారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం, రైతు సమస్యలు, దేశ భద్రతపైనా ప్రశ్నలు లేవనెత్తేందుకు కాంగ్రెస్ సిద్ధమవతోంది. జులై 21 నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరగనున్న సంగతి తెలిసిందే.సోనియాగాంధీ నేతృత్వంలో 10 జనపథ్‌లో పార్లమెంటరీ వ్యూహాత్మక కమిటీ సమావేశమైంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు ప్రమోద్ తివారీ, జైరాం రమేశ్, సురేశ్, మాణికమ్ ఠాగూర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. అనంతరం తివారీ మీడియాతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారని, దీనిపై పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చించాలని డిమాండ్ చేశారు. కాల్పులకు పాల్పడిన ఉగ్రవాదులు ప్రస్తుతం ఎక్కడ ఉన్నారు? ఉగ్రవాద నిర్మూలకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకుందో ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని అన్నారు.

## వారే మనకు స్ఫూర్తి.. మనందరి లక్ష్యం అదే: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

కటక్: భారతదేశాన్ని 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రైతులు, సైనికులు, శాస్త్రవేత్తల నుంచి ప్రేరణ పొంది దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఒడిశాలోని కటక్‌లో రావెన్షా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి హాజరై ఆమె మాట్లాడారు. “భారత్‌లో అమృత్ కాలం నడుస్తోంది. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలపడమే మనందరి లక్ష్యం. ‘దేశమే మొదట.. తర్వాతే ఏదైనా’ అనే భావనే మనకు అతిపెద్ద బలం. మన సైనికులు, రైతులు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, డాక్టర్లు ఆయా రంగాల్లో భారత్‌ను ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మీరూ దేశాభివృద్ధిలో భాగస్వాములవ్వండి. విజ్ఞానం, నైపుణ్యాలు పెంపొందించుకోండి” అని పిలుపునిచ్చారు.

ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగాల హవా కొనసాగుతోందని చెప్పిన రాష్ట్రపతి.. కృత్రిమమేధ, మెషీన్ లెర్నింగ్, 3డీ ప్రింటింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వల్ల మన ఆలోచనా విధానాల్లోనూ, పనితీరులోనూ పెనుమార్పులు వచ్చాయన్నారు. రావెన్షా యూనివర్సిటీ ఈ సాంకేతికతను ఇప్పటికే విస్తృతంగా వినియోగిస్తుండటాన్ని ఆమె అభినందించారు. భాష ప్రాతిపదికన ఒడిశా రాష్ట్ర ఏర్పాటులో రావెన్షా యూనివర్సిటీ పాత్రను ఈ సందర్భంగా ముర్ము ప్రస్తావించారు. ఈ యూనివర్సిటీ విద్యార్థుల నిరసనల కారణంగానే ఉద్యమం తీవ్ర రూపం దాల్చి.. ప్రత్యేక రాష్ట్రం సాకారం దిశగా అప్పట్లో అడుగులు పడ్డాయని గుర్తు చేశారు.

## శ్రీశైలం గేట్లు మూసివేశారు : పై నుంచి తగ్గిపోయిన వరద

మొదటిపేజీ తరువాయి

డ్యామ్ పూర్తి స్థాయిలో నిండటంతో ఈ నెల 8న సీఎం చంద్రబాబు విషయం తెలిసిందే. అయితే డ్యామ్ గేట్లను తెరవడంతో శ్రీశైలానికి భక్తులు, పర్యాటకులు పోటెత్తారు. కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది.

### ప్రస్తుతం శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం వివరాలు

ఇన్ ఫ్లో : 66, 494 క్యూసెక్కులు
ఔట్ ఫ్లో : 68,753 క్యూసెక్కులు
పూర్తిస్థాయి నీటి మట్టం: 885 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం: 882.50 అడుగులు
పూర్తిస్థాయి నీటి నిల్వ : 215.8070 టీఎంసీలు
ప్రస్తుతం నీటి నిల్వ : 201.5820 టీఎంసీలు

## చిరునవ్వుతో బయటకు వచ్చిన శుక్లా..

మొదటిపేజీ తరువాయి

18 రోజుల పాటు అంతరిక్ష కేంద్రంలో గడిపిన శుభాంశు శుక్లా టీం భూమికి చేరుకున్నారు. కాలిఫోర్నియా తీరంలో స్పేస్ డ్రాగన్ క్యాప్సూల్ నుంచి ఒక్కొక్కరుగా క్రూ మెంబర్లను బయటకు తీసుకొచ్చారు స్పేస్ ఎక్స్ టీం. ముందుగా కమాండర్ పెగ్గీ విట్సన్ ను బయటకు తీసుకొచ్చారు. స్పేస్ ఎక్స్ టీమ్ చేతులు పట్టుకుని ఆమెను మెడికల్ చెకప్స్ కు తీసుకెళ్లారు.

ఆ తర్వాత క్రూ గ్రూప్ కమాండర్ శుభాంశు శుక్లాను బయటకు తీసుకొచ్చారు స్పేస్ ఎక్స్ సభ్యులు. బయట కాలుమోపిన శుక్లా చిరునవ్వుతో అభివాదం చేశాడు. సిబ్బంది సహకారంతో మెల్లమెల్లగా అడుగులు వేస్తూ ఇనిషియల్ చెకప్స్ కు వెళ్లాడు.

మొత్తం 20 రోజుల తర్వాత శుక్లా టీం గ్రావిటీని (భూమ్యాకర్షణ శక్తిని) చూస్తోంది. పెగ్గీ విట్సన్, శుక్లా తర్వాత మిగతా క్రూ మెంబర్లను కిందికి దించారు. అందరినీ ఇనిషియల్ మెడికల్ చెకప్స్ కోసం పంపించారు.

జులై 14న అంతరిక్ష కేంద్రం నుంచి బయల్దేరిన డ్రాగన్ స్పేస్ షిప్.. మంగళవారం(జులై 15) మధ్యాహ్నం 3 గంటలకు కాలిఫోర్నియా సముద్రంలో డ్రాగన్ క్యాప్సూల్స్ ల్యాండింగ్ అయ్యింది. ఫసిఫిక్ మహాసముద్రంలో జరిగిన స్ప్లాష్ డౌన్ స్పాట్ లో క్రూ మెంబర్లను బయటకు తీసుకొచ్చేందుకు కాస్త ఆలస్యం జరిగింది. స్ప్లాష్ డౌన్ స్పాట్ డ్రాగన్ క్యాప్సూల్స్ దిగిన వెంటనే కెమికల్ స్ప్రే చేశారు. డ్రాగన్ క్యాప్సూల్స్ హాచ్ ఓపెన్ చేసిన స్పేస్ ఎక్స్ క్రూ.. రికవరీ షిప్ నుంచి ఆస్ట్రోనాట్స్ వచ్చిన వెంటనే మెడికల్ టీమ్ ఇనిషియల్ చెకప్స్ కోసం క్రూ మెంబర్లను తరలించారు. ఈ సందర్భంగా స్ప్లాష్ డౌన్ విజయవంతం అయినందుకు నవ్వుతూ అభివాదం తెలిపాడు శుక్లా.

## ఏసీబీ అదుపులో విశ్రాంత ఈఎన్సీ మురళీధర్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నీటి పారుదల శాఖ విశ్రాంత ఇంజినీర్ ఇన్ ఛీఫ్ జూబ్లీహిల్స్‌లోని మురళీధర్‌రావును ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆయన్ను విచారించనున్నారు. హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్‌తో పాటు మురళీధర్‌రావు బంధువులు, సన్నిహితుల ఇళ్లలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. ఈఎన్‌సీ జనరల్‌గా కీలకంగా వ్యవహరించిన ఆయన ఉమ్మడి రాష్ట్రంలోనే పదవీవిరమణ పొందారు. ఆ తర్వాత ముళీధర్‌రావు పదవీ కాలాన్ని 13 ఏళ్ల పాటు పొడిగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కొన్నాళ్లు పదవిలో ఉన్నారు. మేడిగడ్డపై విజిలెన్స్ నివేదిక తర్వాత మురళీధర్‌రావును ప్రభుత్వం తొలగించింది.

## విద్యార్థులకు ప్రపంచ ఉత్తమ నగరంగా సియోల్.. జీవన వ్యయంలో దిల్లీ బెస్ట్!



ఉన్నత విద్య కోసం అనేక మంది విదేశాల బాటపడుతుంటారు. ఇందులో భాగంగా యూనివర్సిటీల వివరాలతోపాటు జీవన వ్యయం, ఉపాధి అవకాశాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా విద్యార్థులు చదువుకునేందుకు, నివసించేందుకు అనుకూలంగా ఉన్న ఉత్తమ నగరాల జాబితా ను లండన్‌కు చెందిన క్యూఎస్ సంస్థ విడుదల చేసింది. విద్యార్థులకు ప్రపంచంలోనే అత్యుత్తమ నగరంగా దక్షిణ కొరియా రాజధాని సియోల్ నిలిచింది. గత ఆరేళ్లుగా అగ్రస్థానంలో ఉన్న లండన్ ఈసారి మూడో ర్యాంకుకు పరిమితమైంది.

ప్రపంచవ్యాప్తంగా 150 నగరాల్లో యూనివర్సిటీ ర్యాంకింగ్స్, ఉపాధి అవకాశాలు, జీవన వ్యయం, విద్యార్థుల అభిప్రాయాలు తదితర అంశాలను లెక్కలోకి తీసుకుని క్యూఎస్ సంస్థ ఈ జాబితాను రూపొందించింది.

టాప్-130 నగరాల్లో భారత్‌లోని ముంబయి (98), దిల్లీ (104), బెంగళూరు (108), చెన్నై (128)లకు చోటుదక్కింది.

అందుబాటు జీవన వ్యయం కేటగిరీలో దిల్లీ టాప్‌లో నిలిచింది. ముంబయి, బెంగళూరులు టాప్-15లో ఉన్నాయి.

గత జాబితాతో పోలిస్తే ముంబయి 15 స్థానాలు మెరుగుపర్చుకుని టాప్-100లో నిలిచింది. బెంగళూరు 22, చెన్నై 12, దిల్లీ ఏడు స్థానాలు ఎగబాకాయి.

ఉపాధి అవకాశాల కేటగిరీలో దిల్లీ, ముంబయి టాప్-50లో చోటుదక్కించుకున్నాయి. బెంగళూరు 41 స్థానాలు ఎగబాకి 59వ స్థానంలో నిలిచింది.

వరుసగా ఆరేళ్లపాటు మొదటిస్థానంలో నిలిచిన లండన్‌ను అధిక జీవన వ్యయం అంశం దెబ్బతీసింది. ఈ కేటగిరీలో ఏకంగా 137వ స్థానానికి పడిపోయింది.

బెస్ట్ స్టూడెంట్ సిటీస్ ర్యాంకింగ్స్‌లో పెరుగుతున్న భారత్ ఉనికి.. ఆ దేశ ఉన్నత విద్యారంగంలో చోటుచేసుకుంటున్న నిర్మాణాత్మక మార్పులను ప్రతిబింబిస్తోందని ‘క్యూఎస్’ సీఈవో జెస్సికా టర్నర్ తెలిపారు. జాతీయ విద్యావిధానం (ఎన్ఈపీ) 2020 సత్ఫలితాలు ఇస్తోందని పేర్కొన్నారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి

- ఎస్.ఎఫ్.ఐ
- మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 700 మంది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడి
- అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో కు వినతి పత్రం అందజేత

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 16**

మహబూబాబాద్ జిల్లా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్



లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అద్యక్ష,కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు డిమాండ్ చేశారు... ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు 700 మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు.. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత మూడు నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.. స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.. మహబూబాబాద్ జిల్లాలోని కాలేజ్ హాస్టల్కు సొంత భవనాలు నిర్మించాలని వారు అన్నారు.. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, కొలిపాక వీరేందర్, పెద్దపులి బాసు, ఉదయ్, పవన్, గణేష్, వంశీ వరుణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వైద్యాధికారి సుడిగాలి పర్యటన.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ,జూలై.16**

మహబూబాబాద్ జిల్లా లో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతంలోని కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దుబ్బగూడం, కామారం,మర్రిగూడెం, కోమట్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే



కార్యక్రమాలను క్షేత్రస్థాయి సిబ్బంది కల్పించాలని వారికి అవసరమైన సలహాలు సూచనలను ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించలని ఆయన తెలిపారు. అంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములు దాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితే వారికి క్రమం తప్పకుండా మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్డిటి పరీక్షలను నిర్వహించాలని తెలిపారు. అనంతరం కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్నటి దినము ప్రసవించిన బాలింత రాలు యొక్క ప్రసవానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి స్థానిక ఎమ్మెల్యే హెచ్. పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతతో గ్రామస్తులకు తీవ్ర ఇబ్బంది

**జన సముద్రం న్యూస్ జూలై 16**
**సంగారెడ్డి హత్నూర మండలం.**
**సంగారెడ్డి డిస్టిక్ ఇంచార్జ్ క్రైమ్ రిపోర్టర్ ఖాజ పాషా**

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామంలో అపరిశుభ్రత సమస్య గ్రామానికి సమీపంలో ఉన్న దేవులపల్లి దగ్గర సుగుణ కంపెనీ నుంచి వస్తున్న దుర్వాసన వల్ల గ్రామస్తులు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు గ్రామస్తులు అనేక సార్లు కంపెనీ యజమాన్యం ని మరియు అధికారులను మరియు ఎమ్మెల్యేను. అడిషనల్ కలెక్టర్ ను. ఎంపీడీవోను కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు దుర్వాసన కారణంగా పొల్యూషన్ బయటికి వచ్చి చిన్న పిల్లలు సహా ప్రతి ఒక్కరు తీవ్ర ఇబ్బంది పడడం జబ్బుల పాలవ్వడం జరుగుతుంది ఇప్పుడు వచ్చేది




వర్షాకాలం కారణంగా ఈ అపరిశుభ్రత వల్ల గ్రామస్తులు ఇంకా ఎక్కువ రోగాల బారిన పడటం అవుతుందని కంపెనీ యజమాన్యానికి అధికారులకి ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు కంపెనీ యజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు ఎన్ని ఫోన్లు చేసినా ఏమాత్రం సమాధానం ఇవ్వడం లేదు సుగుణ కంపెనీ కంపెనీ వాళ్లతోనే మాట్లాడితే ఆ కంపెనీ ఇప్పుడు కట్టలేదు జయలలితా ముఖ్యమంత్రి ఉన్నప్పుడు కట్టిన సుగుణ కంపెనీ అని మేనేజర్ కి ఎంత చెప్పినా అధికారులు మమ్మల్ని ఏమి చేయలేరని ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని అన్నారు ఏ పార్టీ ఉన్నా గాని మా కంపెనీ మీద ఎవరు ఏం చేయలేరు అని సమాధానం ఇస్తున్నారు మా కంపెనీ సుగుణ కంపెనీకి బి ఆర్ ఎస్ మజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఎమ్మెల్యే చెప్పిన ఎంపీ చెప్పిన తెలంగాణలో ఎంతమంది ఎమ్మెల్యేలు ఎంపీలు మినిస్టర్లు ఎవరికి చెప్పిన ఎవరు మ కంపెనీ మీద చర్యలు తీసుకోలేరని ఎంతమంది వచ్చినా మా కంపెనీ నా ఇష్టం అని సమాధానం ఇస్తున్నారు ఎమ్మెల్యేకి. ఎంపీలకు. అధికారులకు. ఎంపీడీవో. పొల్యూషన్ అధికారులకి ఎవరికీ చెప్పిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు

# ఘనంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ బర్త్ డే వేడుకలు

**మెట్ పల్లి:కోరుట్ల నియోజకవర్గం, (జూలై.16) (జనసముద్రం న్యూస్ ):**

మెట్పల్లి పట్టణంలోని లిమ్రా గార్డెన్ లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మమ్మద్ హైదర్ ఆలీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజే (ఐజెయు) జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపాల చారి, జగిత్యాల సీనియర్ రిపోర్టర్లు మదన్మోహన్, అంజయ్య, రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, మహమ్మద్ హైదర్ అలీ, అల్లె రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు బాసెట్టి హరీష్, నాగిరెడ్డి రఘుపతి, సాజిత్ పాషా, నిమిష కవి రాజేష్,పవిత్ర,ఇందూరి నరేష్, మనోజ్, శ్రీకాంత్, వేణుగోపాల్, సయ్యద్ గౌస్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్



సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ అఫ్రోజ్ పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్ ,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విష్ణుపూరి లో దాదాపు 60 లక్షల రూపాయలతో నాలా పనులు ప్రారంభించిన శ్రవణ్

**మల్కాజిగిరి జన సముద్రం న్యూస్ జూలై 16**



మల్కాజిగిరి కార్పోరేటర్ శ్రవణ్ విష్ణుపూరి కాలనీ లో 60 లక్షల అదనపు నిధులతో నాలా పనులను చెప్పటం జరిగింది. గతం లో దాదాపు 1.5 కోట్ల రూపాయలతో చెప్పట్టిన నాలా పనులకు అదనంగా చెప్పట్టిన ఈ పనితో దాదాపు ఆర్. కే నగర్ సీసీపీల్ నుండి సర్దార్ పటేల్ నగర్ వరకు పూర్తి స్థాయిలో నాలా పని పూర్తి కానుంది. వినాయక చవితి కన్నా ముందే ఈ పనులు పూర్తి చెయ్యాలని అధికారులకు కార్పొరేటర్ శ్రవణ్ సూచించారు. అదే విధంగా జి.ఎన్.ఆర్ మేఘన వద్ద ప్యాచ్ వర్క్ పూర్తి చెయ్యాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఈ మహేష్, ఏ ఈ నవీన్, రమేష్, నాని, శ్రీనివాస్, వెంకటలష్మి, నందు యాదవ్, ఉజ్వల, నాని తదితరులు పాల్గొన్నారు.

# వాసవి డయాగ్నొస్టిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**జనసముద్రం న్యూస్ జూలై 16 హుజురాబాద్**




హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం మంగళవారం నిర్వహించడం జరిగింది. హుజురాబాద్ పట్టణం వాసవి డయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్ నుంచి డాక్టర్ అర్చన వైద్య సేవలు నిర్వహించారు .ఈ సందర్భంగా దాదాపు 90 మంది మహిళలకు ఉచితంగా సీ బీపీ టెస్ట్ ,బిపి, షుగర్ టెస్ట్ నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది .వర్షాకాలం దృశ్య జ్వరాలు పట్ల అవగాహన కల్పిస్తూ బాల వికాస కో ఆర్డినేటర్స్ రజిత, కళ్యాణి, హైమావతి జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఆశా వర్కర్స్ తిరుమల ,ప్రేమలత, సిస్టర్ రక్షిత ,మానస, కార్యదర్శి , కారోబార్ తదితరులు పాల్గొన్నారు

# తల్లిని ఇంట్లోంచి గెంటేసిన కొడుకులు,కోడళ్లు

- ఆర్డీవోకు ఫిర్యాదు చేసిన తులసి వెంకటవ్వ

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**



జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామానికి చెందిన తులసి వెంకటవ్వ ను కొడుకులు,కోడళ్లు తనను పోషించక పోగా ఇంట్లోంచి కొట్టి గెంటి వేశారని సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ను ఆశ్రయించింది.ఆయన సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు మంగళవారం ఫిర్యాదు చేసింది కొడుకులు విదేశాలకు వెళ్లి బాగా సంపాదిస్తున్నా తనకు తిండి పెట్టక కొట్టి ఇంట్లోంచి వెళ్ల గొట్టిన కొడుకులు జగన్,మహేష్,కోడళ్లు గంగ,గౌతమిలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో మధుసూదన్ మాట్లాడుతూ వయో వృద్ధులైన తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యత వారి పిల్లలదేనని,లేని తీరుకు జైలు శిక్ష,జరిమానాలు తప్పవని హెచ్చరించారు.ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరు కొడుకులు,కోడళ్లపై వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బి),సెక్షన్ 4(1),సెక్షన్ 24 ప్రకారం కేసు నమోదు చేసి నోటీసులు జారీ చేయాలని వృద్ధుల చట్టం అసిస్టెంట్ పద్మజ ను ఆదేశించారు. ఆ వృద్ధురాలు వెంట సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కౌన్సెలింగ్ అధికారి పి.సి.హన్మంత రెడ్డి, ప్రతినిధులు వెల్మల ప్రకాష్ రావు, దిండిగాల విఠల్, సత్యనారాయణ, తదితరులున్నారు.

# 20వ తేదీన రామప్ప ఆర్టీసీ స్పెషల్ బస్ సౌకర్యము కల్పిస్తున్నాం..హుజురాబాద్ డిపో మేనేజర్

**జనసముద్రం న్యూస్ హుజురాబాద్ జులై 16**




హుజురాబాద్ పట్టణం మరియు జమ్మికుంట మండలం లోని ప్రయాణికులకు మల్లూరు , మేడారం , రామప్ప , లక్నవరం వెళ్ళే వారికి అవకాశం కల్పిస్తున్నాం అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు. జూలై 20 తేదీన ఉదయం 06:00 కి హుజురాబాద్ డిపో నుండి ప్రత్యేక బస్ ఏర్పాటు చేశాం అని ప్రయాణికులకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి అని తెలిపారు. బస్ టికెట్ ధర పెద్దలకు 800 /- మరియు పిల్లలకు 430 /- అడ్వాన్స్ బుకింగ్ కొరకు డి ఎం: 9959225924 ఎస్ టి ఐ:9704833971 మరియు 9866117385, 9247159535, 9177324963 సంప్రదించండి. అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు. అలాగే ప్రయాణికులతో పాటు, విహార యాత్ర కోసం వెళ్ళే వారికి మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలకు అతి తక్కువ ధరకు స్పెషల్ బస్ ఇస్తాము అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలి అని హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్ర నాథ్ తెలిపారు.

# విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలి

- పిఆర్టియుటిఎస్ అధ్యక్షులు బోయినపల్లి ఆనందరావు

**జగిత్యాల జులై జన సముద్రం న్యూస్ జిల్లా స్టాఫర్**





జగిత్యాల జిల్లా శాఖ పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో కోడిమ్యాల్ మండల శాఖ సభ్యత్వ నమోదులో భాగంగా పుడూరు,నమిలకొండ,చెప్యాల్, కోడిమ్యాల్ కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉండటం డిజిటల్ ఎడ్యుకేషన్ టెక్నాలజీ వినియోగంతో తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగిందని దాని మూలంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి అంజయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాజ మల్లయ్య,నాయకులు రాజయ్య,ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతున్న బిజెపి

**జనసముద్రం న్యూస్ జూలై 16 నల్గొండ జిల్లా. దేవరకొండ**

సాగునీటి ప్రాజెక్టుల కోసం జిల్లాల అష్టదిగ్బంధం కు సిద్ధం కావాలి అసమానతలు లేని సమాజ నిర్మాణమేకమ్యూనిస్టు లక్ష్యం దేవరకొండ లో జరిగిన నల్లగొండ జిల్లా 23వ, సిపిఐ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని దేవరకొండ :రాజకీయ అధికారాన్ని సుస్థిరం చేసుకోవడం కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను రెచ్చగొడుతుందని సిపిఐ రాష్ట్ర కార్య దర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు.దేశంలో పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నా రని. అసమానతలు లేని సమాజం నిర్మించడమే కమ్యూనిస్టుల లక్ష్యమని, కమ్యూనిజానికి అంతం లేదని, మానవ సమాజం ఉన్నంతవరకు కమ్యూనిజం ఉంటుందన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా 23వ,జిల్లా మహాసభ దేవరకొండ పట్టణంలోని అమరజీవి మందడి నర్సింహా రెడ్డి ప్రాంగణం సాయి రమ్య ఫంక్షన్ హాల్లో. నిర్వహించారు. మహాసభ కు ముందు సిపిఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే, పల్లా వెంకట రెడ్డి సిపిఐ పతకాని ఎగురవేశారు .మహాసభ ప్రారంభ ఉపన్యాసంలో సాంబశివరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత శ్రమజీవులు, కార్మికులు కలిగిన పెద్ద పార్టీ కమ్యూనిస్టు అని ప్రపంచంలో ఏ దేశంలోనైనా కమ్యూనిస్టులు ఉంటున్నారని గుర్తు చేశారు. కాంగ్రెస్, బిజెపి లాంటి ఇతర బూర్జువా పార్టీలు వారి ప్రాంతాలకు పరిమిత మైతారని అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలుగా పూర్తి చేసుకుందని, పేదల పక్షాన నిలబడేది ఎర్ర జెండా పార్టీ అని ఆయన కొనియాడారు. ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను అమిత్ షా 2026 మార్చి వరకు అంతం చేస్తామని చెప్పడం దుర్మార్గం అన్నారు. మావోయిస్టులు అంటే ఎవరో కాదని,వారు మనవాళ్లేనని ఆపరేషన్ కగార్ పేరు తో చంపడం అటవీక న్యాయమా అని ప్రశ్నించారు. దేశంలో మావోయిస్టులను చంపుతుంటే ప్రశ్నించింది సిపిఐ మాత్రమేనని. అన్ని రాజకీయ పార్టీలను ఏకం చేసి కగార్ ఆపరేషన్ ఆపాలని నిలదీసిందన్నారు. దేశంలో దోపిడీ చేసేవారు చట్టసభలలో ఉంటే ప్రజల కోసం పనిచేసేవారు అడవులలో, రోడ్లమీద ప్రజల మధ్య ఉంటే పాలకులు వీరిపై అక్రమంగా పెట్టిన కేసులతో, నిర్బంధంతో జైల్లో ఉన్నారని వీరిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల పైన ఉందన్నారు. భారతదేశంలో ఎప్పుడో ఒకప్పుడు కమ్యూనిస్టుల రాజ్యం వస్తుందన్నారు. వివిధ కారణాల వల్ల విడిపోయిన కమ్యూనిస్టులంతా బేషజాలాలు వదిలేసి ఒక తాటిపై వస్తే దోపిడి వర్గాల రాజ్యాన్ని కూల్చవచ్చు అన్నారు. గత పదేళ్లు రాష్ట్రంలో నియంతృత పోకడ అవలంబించిన కేసీఆర్ ను గద్దె ఎక్కనివ్వకుండా ఓడించడంలో సిపిఐ ప్రధాన భూమిక పోషించిందన్నారు. ఆగస్టు మాసంలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని ఈ



ఎన్నికలలో కమ్యూనిస్టు అభ్యర్థులు అధిక స్థానంలో గెలుపొందాలని ప్రస్తుతం నడుస్తున్న పొత్తు ధర్మాన్ని పాటించడంతోపాటు స్థానికంగా ఉన్న రాజకీయ పరిణామాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికలకు వెళ్లాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నికల్లో సిపిఐ బాలాన్ని చూపించడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో బిజెపిని అడుగుపెట్టనివ్వకుండా ఉప ఎన్నికల్లో బిజెపి ఓడించడం జరిగిందన్నారు. ఎన్నికల పొత్తులో భాగంగా రాష్ట్రంలో కాంగ్రెస్ కి మద్దతు ఇచ్చినప్పటికీ జిల్లాలో ఉన్న ప్రధానమైన సమస్యలపై పోరాడవలసిన అవసరం కమ్యూనిస్టులకు ఉందన్నారు. ఉమ్మడి జిల్లాలో సిపిఐ అనేక సమస్యలపై రాజీ లేని పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఉందని, నాడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపిన మహోత్తరమైన చరిత్ర జిల్లాకే దక్కిందన్నారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను ప్రభుత్వం పూర్తి చేయకుంటే జిల్లాలో దిగ్బంధం చేసేందుకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 26న ఖమ్మం జిల్లాలో జరిగే సిపిఐ 100 వసంతాల జాతీయ స్థాయి ముగింపు బహిరంగ సభకు దేశం నలుమూల నుండి లక్షలాదిమంది తరలివస్తున్నారని ఈ జిల్లా నుండి కూడా లక్షలాది మంది త కమ్యూనిస్టులకు ఊహించని పరిణామాలు ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిజాన్ని అంతం చేయలేరు మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కధార్ పేరుతో కమ్యూనిజం ని అంతం చేయాలని చేస్తున్న కుట్రలు సమంజసం కాదని కమ్యూనిజం అజేయమని కమ్యూనిజానికి అంతం లేదని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి అన్నారు దేశంలో మతోన్మాదం రోజురోజుకు పేట్రేగిపోతుందని అధికారం ఓట్ల కోసం బిజెపి మతోన్మాద ఎజెండా ఎంచుకొని ప్రజలకు మధ్య చిచ్చు పెట్టదు అధికారాలను కోసం పాకులాడుతుందని దేశ యువత. ప్రజాస్వామ్యవాదులు ఆలోచించి బిజెపి చేసే కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ దోపిడిదారులకు బడా బాబులకు ప్రభుత్వ రంగ సంస్థలను రారా దత్తం చేస్తున్న దాని ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లను కార్మిక హక్కులను కాలరాస్తుందని ఆయన అన్నారు దేశంలో కమ్యూనిస్టులకు మంచి రోజులు రాబోతున్నాయని రాబోవు రోజుల్లో కమ్యూనిస్టు పార్టీకి పూర్వ వైభవం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు




### పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి కాల పరిమితి,అధిక నిధులు కేటాయించాలి:

సిపిఐ జిల్లా కార్యదర్శి, MLC నెల్లికంటి సత్యం కెసిఆర్ ప్రభుత్వం గత పదేళ్లలో జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి.సత్యంఆరోపించారు.డిండి ఎత్తిపోతల పథకానికి హడావుడిగా శంకుస్థాపన చేసినప్పటికీ డిపిఆర్ ఆమోదించకుండా ప్రాజెక్టుకు ఎక్కడినుండి నీరు తెస్తారో అనేది స్పష్టత లేకుండానే ప్రారంభించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ ప్రాజెక్టుకు 1800 కోట్లు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని కేవలం నిధులు కేటాయించడమే కాకుండా కాల పరిమితి ప్రకటించి అధిక నిధులు కేటాయిస్తే తప్ప పూర్తి కాదని పేర్కొన్నారు. గోదావరి జలాలను ఆంధ్ర ప్రాంతానికి తరలించుకోవాలని ప్రయత్నంలో భాగంగానే బనకచర్ల ప్రాజెక్ట్ ప్రస్తావన ముందుకు వస్తుందని బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ కరువు పీడితతో అనేక ఇబ్బందులు పడ్డ ప్రజలకు ఫార్మా కంపెనీల ద్వారా కాలుష్యం వెదజల్లుతుందన్నారు. ఇప్పటికే చౌటుప్పల్ లాంటి ప్రాంతం కాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని ఈ ఫార్మా కంపెనీలను రాకుండా అడ్డుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం మహాసభలో భవిష్యత్ కార్యాచరణ ప్రకటించబోతున్నామని స్పష్టం చేశారు ఈ మహాసభకు పల్లా దేవేందర్ రెడ్డి, టి వెంకటేశ్వర్లు, బొ ల్లె మంజుల.అధ్యక్ష వర్గం వహించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి,సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి,ఉజ్జిని రత్నాకర్ రావు,ఉజ్జిని యాదగిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య,గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమావత్ అంజయ్య నాయక్,ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు లోడంగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి,ఆర్ అంజ చారి,బొడ్డుపల్లి వెంకటరమణ, బంటు వెంకటేశ్వర్లు,బొల్గురి నర్సింహా, గురిజ రామచంద్రం, నల్పరాజు రామలింగయ్య, వల్లమల్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

# కోతుల, కుక్కల భారీ నుండి హుజురాబాద్ పట్టణ ప్రజలను కాపాడండి

- **పరిసరాల పరిశుభ్రతలో రోడ్లను శుభ్రం చేయండి.**
- **మున్సిపల్ కమిషనర్ కు బిఆర్ఎస్ మహిళా నేత ప్రభావతిరెడ్డి విజ్ఞప్తి**

**జనసముద్రం న్యూస్ జూలై 16 హుజురాబాద్**

హుజురాబాద్: హుజూరాబాద్ పట్టణంలో విచ్చలవిడిగా కోతులు, కుక్కలు ప్రజల మీద పడి దాడి చేయడం, కరవటం నిత్యం జరుగుతున్న సంఘటనగా మారిందని, ఇలాంటి సంఘటనలు జరిగి ఇప్పటివరకు హుజురాబాద్ పట్టణంలో కొంతమంది గాయపడటం, పలువురు మరణించడం జరిగిందని ఇప్పటికైనా హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య స్పందించి వాటి భారీ నుండి ప్రజలను కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు పూసల ప్రభావతి రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. నిత్యం కోతులు ఎక్కడపడితే అక్కడ తిరుగుతూ స్కూల్ కి వెళ్లే పిల్లల మీద, ఇంటి వద్ద ఉండే మహిళల పైన పడి కరవడంతో పాటు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయన్నారు. ఎంతో మంది గాయాల పాలవుతున్నప్పటికీ హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ప్రభావతిరెడ్డి



ఆవేదన వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణములో ఎవరి ఇండ్ల మీద చూసిన కోతులు కనబడుతున్నాయనీ, ఈ కోతులు ప్రజలపై దాడి చేయడం, ఇళ్లల్లో చొచ్చుకొని వచ్చి ఇంట్లో వండిన ఆహార పదార్థాలు పాడు చేయడం, ఇతర వస్తువులను ఎత్తుకొని పోవటం ఇంట్లో ఉన్న వారు కోతులను వేల్లగొట్టడానికి ప్రయత్నం చేస్తే ఆ ఇంట్లో ఉన్న వ్యక్తులు మీద దాడి చేయడం, రోడ్ల వెంట వెళ్లే వారినీ కరవటం ఎక్కడంటే అక్కడ మీద దాడి చేసి గాయపరచటం ఇలాంటి సంఘటనలు నిత్యం జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రైవేట్ హాస్పిటల్ లకు వెళ్ల లేక ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి ఇంజక్షన్లు ఇచ్చుకోవడం ఇలాంటి సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయన్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్, వారి సిబ్బంది దృష్టికి వచ్చినప్పటికీ కూడా వారు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆమె అన్నారు. గతంలో మున్సిపల్ పాలకవర్గం ఉన్నప్పుడు రెండు మూడు సార్లు కోతులను పట్టుకొని వెళ్లి ఇతర ప్రాంతాలలో, అడవిలో విడిచిపెట్టిన సంఘటనలు ఉన్నాయన్నారు. పాలకవర్గం సమయం ముగిసినప్పటి నుండి ఇప్పటివరకు ఒక్కసారి అయినా మున్సిపల్ కమిషనర్, సిబ్బంది ఈ కోతుల , కుక్కల గురించి ఒక్కసారి అయినా చర్యలు చేపట్టిన పాపాన పోలేదన్నారు. అందుకే కరీంనగర్ జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్, హుజురాబాద్ ఆర్డీవో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ చొరువా తీసుకొని వెంటనే కోతులను పట్టణము నుండి తరిమివేయడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే పట్టణంలోని చాలా వాడాలల్లో అంతర్గత రహదారులు శుభ్రం చేయక చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయని వెంటనే పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి రోడ్లపై చెత్త చెదరని తొలగించి శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కు ప్రభావతి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల చెందిన అస్వస్థతకు గురి అయిన విద్యార్థులను పరామర్శించిన బిజెపి నాయకులు

**జన సముద్రం న్యూస్ జూలై 16 నల్గొండ జిల్లా. దేవరకొండ**



నిన్న జరిగినటువంటి ముదిగొండ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయినటువంటి విద్యార్థులను ఆసుపత్రిలో పరామర్శించిన బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకూరి నరసింహా పరామర్శించారు వారు మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న విద్యార్థులందరినీ మన కుటుంబ సభ్యులుగా భావించి అక్కడ ఉన్నటువంటి ఇన్చార్జి హెడ్మాస్టర్ పనిచేసే సిబ్బంది వాళ్ళు జాగ్రత్త వహిస్తే ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉంటాయని తెలిపారు మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని వారన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు జల్దా భాస్కర్, నేరేడు గోమ్ము మండల అధ్యక్షులు నాగిళ్ల ఆంజనేయులు,పట్టణ ప్రధాన కార్యదర్శి చిలక రాజు బిక్కు, చిత్రాల నాగేంద్ర, రఘు, రాజమురీ శ్రీకాంత్, తదితరులు పరామర్శించారు...

# రామన్నపేట మండల కుమ్మరి సంఘం కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు

- **యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్**
- **రామన్నపేట మండల కమిటీ ఏర్పాటు...**



**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రామన్నపేట మండల అడహక్ కమిటీ కన్వీనర్ గా బొడ్డుపల్లి సైదులు మరియు కో కన్వీనర్ గా కొయ్యకూరి సైదులు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరితోపాటు రామన్నపేట మండల సభ్యులుగా సిలివేరు సురేష్ స్వామి, పూసకురి నాగరాజు, తాడూరు జంగయ్య, రాచకొండ నరసింహులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. కుమ్మరి కులాభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేయాలని గ్రామ గ్రామాల ఉన్న కుమ్మరులను ముందుకు తీసుకురావాలని, మన హక్కుల సాధనకు కృషి చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ తోపాటు కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ మరియు జిల్లా సభ్యులు తాడూరు ఆంజనేయులు డిసిఎం, తాడూరు గణేష్ మరియు రామన్నపేట కుమ్మరి సంఘం సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# జూటా మాటలు - మోసపు వాగ్ధానాలు

**జనసముద్రం రామకృష్ణాపూర్ జూలై 15**



రామకృష్ణాపూర్ ఏరియా హాస్పిటల్ నందు హెచ్.ఎమ్.ఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ సింగరేణిలో తన యాభైఏండ్ల ప్రయాణంలో 1975 నుండి 2025 వరకు ఇంత దుస్థితిలో సింగరేణిని ఎన్నడూ చూడలేదని వాపోయారు. తెలంగాణ వస్తే బాగుపడుతం అనుకున్నం కానీ బాధపడుతున్నం. మభ్యపెడుతూ పబ్బంగడుపుతున్న గుర్తింపు, ప్రభుత్వ (ప్రాతినిధ్య) సంఘాలు ఇప్పటికైనా హక్కుల పరిరక్షణకు పాటుపడాలన్నారు. కొత్త గనులు తెస్తాం తెస్తాం అంటూ బారాసాల్ గడిసినయ్ అవన్నీ వట్టిమాటలు, గనులు అలాట్ మెంట్ చేపిస్తామంటే సింగరేణికార్మికులు జేజేలు కొడతరు కానీ ఇదేమాట పన్నెండేండ్లనుండి చెప్పి చెప్పి కార్మికులను మభ్యపెడుతున్నారు. తెలంగాణ వచ్చినంక ఇంతవరకు ఒక్క కొత్త గని కూడా రాలేదు. స్వంత ఇంటి పథకం అంటే నిజమే అనుకున్నం కానీ అది ఎన్నికల కుతంత్రమే అయ్యింది.ఎవ్వలకు జాగా లకు డబ్బులివ్వకున్నా ఎవరి క్వార్టర్ వాల్లకిస్తే అదే పదివేలు. సింగరేణి కార్మికుడు బార్డర్ల సైనికుడని ఇన్ కం టాక్స్ రద్దుచేస్తమంటే వారెవ్వా తెలంగాణ ప్రభుత్వం అనుకున్నం కానీ మనకివ్వాల్సిన బకాయిలు కూడా 40 వేలకోట్లు ఎగనామం పెడ్తరనుకోలే, తెలంగాణ వచ్చినంక మనదేకదా ప్రభుత్వం ఇంక మనకేం డోఖా లేదనుకున్నం కానీ పన్నెండేండ్ల నుండి ఒక్క గని కొత్తది రాలే, సగం గనులను మూసేసింద్రు నూతనంగా జి.పి.రావ్,ఎన్టీఆర్ హయాంలో ఇచ్చినట్టు రన్నింగ్ తో పనులిస్తరనుకున్నం కానీ లక్షా ఇరవై వేల నుండి మూడోవంతు నలభైవేలకు కుదిస్తరనుకోలేదు. సింగరేణి కొత్తగా థర్మల్ సోలార్ లో ఇతర రంగాల్లో ప్రవేశిస్తుంటే కార్మికులను సింగరేణి కార్మికులనే నియమిస్తరనుకున్నాం కానీ కాంట్రాక్టు కార్మికులను నియమిస్తరనుకోలేదు. క్వార్టర్లు,డిప్టేషన్, ప్రమోషన్లు,మెడికల్ పారదర్శకంగా ఉంటాయని నమ్ముకున్నాం కానీ, అవినీతి అంతమైతదనుకున్నాం కానీ డీజిల్లో, ఓ.బీ.లో,గ్రేడ్లలో, కాంట్రాక్టుల్లో చివరకు ప్రమోషన్లలో కూడా అవినీతి దందానే రాజ్యమేలుతుందనుకోలేదు. విజిలెన్స్ పేరుతో మెడికల్ ఆపడం హాస్యాస్పదం, మెడికల్ ఇన్వాలిడేషన్ ఏ ఏరియాలో వారిని ఆ ఏరియాలో చేస్తే అవినీతికి చోటుండదని వారు సూచించారు.ఈసందర్భంగా కార్మికులు హెచ్.ఎమ్.ఎస్ లో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ జే.శ్రీనివాస్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి, కేంద్ర నాయకులు తిప్పారపు సారయ్య,వెల్దిసుదర్శన్,జెల్లిరాజేష్,ప్రదీప్, చొప్పరి రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళ లో ఎంపికైన వారికి నియామక పత్రాలు:

**మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై.16**





మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో శ్రీ రైతు మిత్ర ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మహబూబాబాద్ కంపెనీలో ఉద్యోగవకాశాలను కల్పించుటకు తేది: 02.07.2025 న నిర్వహించిన జాబ్ మేళాలో (52) మంది అభ్యర్థులు పాల్గొనగా అందులో (23) మంది ఎంపికయ్యార ని జిల్లా ఉపాధి అధికారి శ్రీమతి టి.రజిత తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు నేడు అనగా మంగళవారం కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి శాఖ కార్యాలయంలో జిల్లా పరిశ్రమల శాఖ, జనరల్ మేనేజర్ శ్రీమన్నారాయణ ముఖ్య అతిదిగా విచ్చేసి నియామక పత్రాలను అందజేశారు. శ్రీ రైతు మిత్ర ఆర్గానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మహబూబాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఎంపికైన వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో కంపెని జిల్లా మేనేజర్ మమత, జిల్లా ఉపాధి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

- టీయూడబ్ల్యూజే(ఐజేయు) జగిత్యాలజిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు
- ప్రతి మండలానికో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణం, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల నిర్మాణం కొరకు కృషి చేస్తా

**కోరుట్ల నియోజకవర్గం, (జూలై.16) (జనసముద్రం న్యూస్ ):**

మెట్‌పల్లి పట్టణంలోని జర్నలిస్టుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు చీటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఆధ్వర్యంలో పట్టణంలోనే లిమ్రా గార్డెన్ లో ఏర్పాటు చేసుకున్న ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ తో పాటు మెట్ పల్లి కార్యవర్గ సభ్యులు శ్రీనివాసరావు ను శాలువతో సన్మానించి,గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రావు మాట్లాడుతూ జిల్లా లోని ప్రతి మండలానికి ప్రెస్ భవనం నిర్మాణం కొరకు, అర్హులైన పాత్రికేయులకు ఇందిరమ్మ ఇల్లా మంజూరి కొరకు తన వంతుగా కృషి చేస్తానని అన్నారు. మెట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రతినెల



సమావేశం ఏర్పాటు చేసి సభ్యులందరూ జర్నలిస్టుల సహాయనిధి ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఆ నిధితో ఆపదలో ఉన్న తోటి పాత్రికేయులకు సహాయ సహకారాలు అందించడం గొప్ప విషయమని దానిని దృష్టిలో పెట్టుకొని నేను కూడా జర్నలిస్టుల సంక్షేమ నిధి కోసం స్థానిక, స్థానికేతర నాయకుల సహకారంతో సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తానని అలాగే ప్రతి జర్నలిస్టుకు ప్రమాద బీమా, పోస్టల్ బీమా సౌకర్యాలు కల్పించేందుకు అన్ని విధాల పార్టీలకతీతంగా అందరి సహకారంతో అన్ని విధాల అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు. అంతకుముందు తన గెలుపులో భాగస్వామ్యమైన మెట్ పల్లి ప్రెస్ క్లబ్ సభ్యులకు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు ప్రతి ఒక్కరిని సాలువతో



ఘనంగా సన్మానించారు. మెట్పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులందరికీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ గోపాల చారి, జగిత్యాల సీనియర్ రిపోర్టర్లు మదన్మోహన్, అంజయ్య, రాకేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపూర్ణ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, మహమ్మద్ హైదర్ అలీ, అల్లె రాము కోశాధికారి సిరిసిల్ల వేణుగోపాల్, సహాయ కార్యదర్శులు చంద్రశేఖర్, నరేష్, కార్యవర్గ సభ్యులు బాసెట్టి హరీష్, నాగిరెడ్డి రఘుపతి, సాజిత్ పాషా, నిమిష కవి రాజేష్,పవిత్ర,ఇందూరి నరేష్, మనోజ్, శ్రీకాంత్, వేణుగోపాల్, సయ్యద్ గౌస్ మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూరం సంజీవ్,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ సాజిద్ పాషా, గౌరవ అధ్యక్షులు మాసుల ప్రవీణ్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజరి శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ అఫ్రోజ్ పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, సభ్యులు ఆగ సురేష్ ,బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల స్మశాన వాటిక( ఖబ్రస్తాన్ )స్థలం కొరకు ఎమ్మార్వోకి వినతి

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.16) జనసముద్రం న్యూస్**



బీబీనగర్ పట్టణ కేంద్రంలో ముస్లింల స్మశాన వాటిక స్థలం కొరకు బీబీనగర్ లోని ఈద్గా ఖబ్రస్థాన్,జామా మస్జిద్,రిజ్వాన్ మస్జిద్ కమిటీల ఆధ్వర్యంలో మండల తహాశీల్దార్ ని కలిసి బీబీనగర్ లోని ముస్లింల స్మశాన వాటిక యొక్క సమస్యను వెంటనే తీర్చాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ప్రస్తుతం బీబీనగర్ లోని రెండు ఖబ్రస్థాన్ లో ఒకటి పూర్తిగా నిండిపోయినది.మరొకటి చెరువు నీరు నిండడం వల్ల అందులో స్థలం లేకుండా అవుతుంది.కావున ముస్లింలు ఎవరైనా చనిపోతే పూడ్చడానికి స్థలం లేదు.ఈ యొక్క సమస్యను బీబీనగర్ తహాశీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి,తొందరలోనే పై అధికారులకు నివేదిక పంపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఈద్గా ఖబ్రస్తాన్ కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ కుతుబుద్దీన్,జామా మస్జిద్ ప్రెసిడెంట్ ఎండి మోయిన్,రిజ్వాన్ కమిటీ ప్రెసిడెంట్ మిస్బా,ఫరీద్,ముస్లిం మైనార్టీ పెద్దలు సయ్యద్ బషీరుద్దీన్,మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ అజహర్,రషీద్,బిలాల్,ఆసిఫ్ మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నూతనంగా విధులలో చేరిన ఎమ్మార్వో ప్రసాద్ రావు కు సన్మానం

- రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్



**జనసముద్రం న్యూస్ జులై 16 ఎల్కతుర్తి మండలం**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోనీ ఎమ్మార్వో కార్యాలయంలో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మార్వో ప్రసాద్ రావుకు రైతు రక్షణ సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్ ఎల్కతుర్తి మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా రిపోర్టర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రజలందరి ఉన్న సమస్యలు అన్ని విధాల పరిశీలించి ప్రతి ఒక్కరికి సహకరించి వారి వారి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మార్వో ప్రసాద్ రావు కు తెలియజేశారు, నూతనంగా విధులలో చేరిన ఎమ్మార్వో మా పరిధిలో సమస్యలు పరిశీలించి సాధ్యమైన తొందరలో వారి వారి సమస్యలు పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా రిపోర్టర్స్ శ్రీ రామోజు సతీష్ చారి, నార్లగిరి మహేందర్, కందుకూరి మహేష్ చారి, కందుకూరి రాజు, అంబాల బాబు, సీనియర్ అసిస్టెంట్ నెహ్రూ రైతు సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోదాడి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.16) జనసముద్రం న్యూస్**

బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహా పాల్గొని మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలోని ఐదు మండలలాలో,మూడు పట్టణాలలో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధాన్ని ఎత్తివేసి ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.హెచ్ఎండిఏ పరధి పేరుతో ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చౌటుప్పల్, పోచంపల్లి, బీబీనగర్, బొమ్మలరామారం, భువనగిరి మండలాల్లో భూ పంపిణీ నిషేధాన్ని



పెట్టడం వల్ల అప్పటికే అనేకమంది పేదలు ఆయా మండలాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నారని అన్నారు.ఆనాటి నుండి నేటి వరకు పలుమార్లు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులకు,ప్రజాప్రతినిధులకు పట్టాదారు పాసుబుక్కుల కోసం దరఖాస్తులు పెట్టుకున్న నేటికీ ఎవరు కూడా వారి సమస్యను పరిష్కరించలేదని ఆవేదన వెలిబుచ్చారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ,జిల్లాలు ఏర్పడ్డ నేటికీ పేదలు సాగు చేసుకుంటున్న భూములకు మాత్రం పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం భూ పంపిణీ నిషేధం ఎత్తివేసి,ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్న వారందరికీ వెంటనే పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీబీనగర్ లో ఈనెల 23,24 తేదీలలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములు పేదలకు పంచి పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని,గుడిసెలు వేసుకున్న వారికి పట్టాలు ఇవ్వాలని,కోరుతూ చేపట్టబోయే ఉద్యమాన్ని గురించి చర్చిస్తామని తెలిపారు.ఈ సమావేశాలకు ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి బి.వెంకట్,రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.నాగయ్య, ఆర్.వెంకట్రాములు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య,గంగాదేవి సైదులు,జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య,జూకంటి పౌలు,జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి,జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ బాలయ్య,బొయ యాదయ్య,దొడ్డి బిక్షపతి,కొండపురం యాదగిరి,బొడ్డు కిషన్,మెతుకు అంజయ్య,గాడి శ్రీనివాస్,మానే సాలయ్య,ప్రసాదం విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా రేసు లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.16) జనసముద్రం న్యూస్**




ఘట్కేసర్ మున్సిపల్ పరిధి లోని లయన్స్ క్లబ్ ఘట్కేసర్ చార్టర్ ఆధ్వర్యంలో మొట్టమొదటి కార్యక్రమంగా లయన్.రేసు లక్ష్మారెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వాసవి టవర్స్ లైన్స్ కార్యాలయంలో కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఘట్కేసర్ కమ్యూనిటీ హాస్పిటల్లో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేయడానికి కమ్యూనిటీ హాస్పిటల్స్ సూపరిండెంట్ డాక్టర్ అనురాధ అనుమతితో పండ్లు,బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది.ఇలానే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మునుముందు ఎన్నో సేవా కార్యక్రమాలను చేయదల్చామని లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ అయినటువంటి రేసు లక్ష్మారెడ్డి చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడిపల్లి చార్టర్ ప్రెసిడెంట్ వేముల కేశవనాదం గౌడ్,ఇన్చార్జి అశోక్ గుప్తా మహేందర్,మరియాల సందీప్,మహిళా లయన్ మెంబర్స్ అయినటువంటి శారద,లావణ్య,చందన,దుర్గ,నూతనంగా ఎన్నుకోబడిన ఘట్కేసర్ చార్టర్ ప్రెసిడెంట్ సారా శ్రీనివాస్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బచ్చు ప్రమోద్ గుప్తా,కోశాధికారి సన్నిధి కృష్ణ ప్రసాద్,వైస్ ప్రెసిడెంట్ హిమబిందు,మెంబర్షిప్ కమిటీ చైర్పర్సన్ నగేష్ కుమార్,మారం లక్ష్మారెడ్డి,డాక్టర్ జంగయ్య,రవిశంకర్,బొట్టు కృపానిది,సిహెచ్ మహేందర్ రెడ్డి,సార రాజు,సయ్యద్ హమీద్,కందకట్ల సుదర్శన్ రెడ్డి, హరిబాబు, శ్రీలక్ష్మి,మాధవి పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల సంఘం పార్టీ ఆధ్వర్యంలో చలో ఉట్నూర్

**జనసముద్రం న్యూస్ రిపోర్టర్ జన్నారం మండలం**



జులై 15 మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని నేడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు పేదల పార్టీ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 27న ఉట్నూర్ లో జరిగే భారీ బహిరంగ సభకు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని ఈరోజు కరపత్రాలను విడుదల చేశారు అనంతరం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పేదలకు భూమి లేక వలస వెళుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదలకు వీలైనంత తొందరలో భూమిని దున్నుకోవడానికి అప్పచెప్ప భూమికి పట్టాలు ఇవ్వాలని ఈరోజు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ యొక్క కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ధారంగుల ఎల్లయ్య జిల్లా జనరల్ సెక్రెటరీ వేముల నరసయ్య జన్నారం మండల అధ్యక్షులు బోడ కిషన్ నాయక్ జనరల్ సెక్రెటరీ చిందం రాజమౌళి జిల్లా మహిళా అధ్యక్షురాలు దేవరకొండ సంధ్య మరియు తదితరులు పాల్గొన్నారు

# బోనాల పండుగను వైభవంగా జరుపుకునేందుకు చెక్కుల పంపిణీ ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీ

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి జూలై 16**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో ని 92 దేవాలయాలకు గాను మంజూరైన రూ.30,61,000/ ముప్పై లక్షల అరవై ఒక వెయ్యి రూపాయలు మంజూరైన నిధులను చెక్కుల రూపేణ దేవాలయాల కమిటీ ప్రతినిధులకు ఈ వో సత్యనారాయణ , కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ , నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి పంపిణి చేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా కన్నుల పండుగ వాతావరణం లో అంగరంగ వైభవంగా బోనాలు జరుపుకోవాలని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని ,బోనాలు



అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అన్ని మతాల ప్రజలు అంగరంగా వైభవంగ పండుగలు జరుపుకునేల కృషి చేస్తున్నారు అని , పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. అన్ని రంగాలలో తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకెలుతున్నారని పి ఏ సి చైర్మన్ గాంధీ కొనియాడారు. బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేసి కన్నుల పండుగ వాతావరణం లో బోనాలు జరిగేలా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేలా చూడలని అధికారులకు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, దేవాలయాల కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అందుబాటులో ఉంటా ... అభివృద్ధి చేస్తా

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.

**జనసముద్రం న్యూస్ జులై 15 ఉప్పల్ ఇంచార్జ్:-**



రామంతాపూర్ బగాయత్ వెంకట సాయి నగర్ కాలనీ సర్వే నెంబర్ 40 ,40/ఏ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో సాంక్షన్ అయి ప్రారంభోత్సవం జరగాల్సినటువంటి బ్రిడ్జ్ స్థలాన్ని ఈరోజు కాలనీవాసులతో కలిసి పరిశీలించిన బండారి లక్ష్మారెడ్డి . ఈ మేరకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాక్స్ కల్వర్టు పనులను వచ్చేవారంలో ప్రారంభిస్తానని వాటితోపాటు కాలనీలో డ్రైనేజీ లైన్లు సీసీ రోడ్లు సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో గంధం నాగేశ్వరరావు, బోసానీ పవన్ కుమార్ ,సర్వే సత్తయ్య యాదవ్, రమేష్ గౌడ్ , ఎ .విజయేందర్ రెడ్డి, శంకర్, రమేష్ యాదవ్, హుస్సేన్, శివ యాదవ్, ఐలేష్ యాదవ్, గోపాల్,అశోక్, గోవింద్, శీను, పరశురాం, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లాల్జీ దేశాయ్ జన్మదిన వేడుకలు

- పిట్టల బాలరాజ్ ఆద్వర్యంలో అనాధాశ్రమంలో దుప్పట్లు పండ్లు పంపిణీ...





**యాదాద్రి భువనగిరి జిల్లా జన సముద్రం న్యూస్:**
కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవ దళ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ గారి జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా అనాధ ఆశ్రమం వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్డు దుప్పట్లు పంపిణీ చేసిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్ ముదిరాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో ఈరోజు బోనగిరి పట్టణం మున్సిపాలిటీ లో వృద్ధుల ఆశ్రమంలో పేదలకు పండ్లు బ్రెడ్డు బెడ్ షీట్స్ పంపించేసినం సందర్భంగా భారతదేశంలో అన్ని రాష్ట్రాలలో సేవాదళ్ ఇంప్లిమెంట్ అన్ని రాష్ట్రాల తిరుగుతూ బూత్ స్థాయి కమిటీలు మండల స్థాయి కమిటీలు జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు మరియు భారతదేశంలో గుజరాత్ బీహార్లో ఎన్నో కార్యక్రమాలు సేవ దళ్ నిర్వహించారు రాబోయే రోజుల్లో బీహార్ గుజరాత్ ఎన్నికల కోసం సేవలలు ముందుండి పోరాటం చేస్తున్నాం కష్టపడుతూ పార్టీ కోసం సిద్ధాంతం కోసం రాహుల్ గాంధీ ప్రధాని కోసం ముందుండి సేవాదళ్లను నడిపించే నాయకుడు ఈరోజు అన్ని రాష్ట్రాల్లో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసినారు మతతత్వ బిజెపి పార్టీ గద్దె దించే వరకు హార్నేషన్ లు కష్టపడుతూ ఉన్నారు. స్వతంత్ర పోరాటంలో హిందుస్థాన్ సేవాదళ్ ఏర్పాటుచేసి బ్రిటిష్ వారిని తరిమికొట్టే ఊహ రచనలు చేసినారు ఆరోజు పండిత్ జవహర్లాల్ నెహ్రూ ప్రధాని స్వతంత్రం కోసం ఎన్నో పోరాటాలలో సుభాష్ చంద్రబోస్ సేవాదళ్ విభాగంలో పని చేసినారు స్వతంత్రం వచ్చినంక సేవాదళ్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ ఎస్ ఆర్ డి కార్ నారాయణ సుబ్బారావు కాంగ్రెస్లో విలియం చేసినారు అప్పటినుంచి ఇప్పటివరకు సేవాదళ్ పార్టీ అనుబంధ సంస్థల కొనసాగుతుంది ఆ రోజుల్లో ఇందిరాగాంధీ గాని రాజీవ్ గాంధీ గాని ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది సేవాదళ్ శిక్షణ పొందినారు ప్రతి కార్యకర్త పార్టీ మారే సమస్య ఉండదు. ఈరోజుల్లో పార్టీ సిద్ధాంతాలు తెలియకుండా పార్టీలో అన్ని పదవులు పార్టీ కోసం సేవదల్లో శిక్షణ పొందండి పార్టీ సిస్టం జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో వందేమాతరం ధ్వజ్గీత్ జాతీయగీతం జెండా ఎగరేసే ముందు జెండా సిస్టం తెలియజేస్తాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు నాయకత్వంలో పార్టీ సంక్షేమ పథకాలు ఇవాళ మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇందిరమ్మ ఇండ్ల లోన్ కార్యక్రమం జరుగుతుంది 200 యూనిట్ల కరెంటు బిల్లు మాఫీ ఉచితంగా కరెంటు ఉత్పత్తి చేస్తున్నాం రైతులకు రుణమాఫీ ఇవాళ అధికారంలోకి రాగానే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో 60 వేల ఉద్యోగాలు గడిచిన 16 నెలల్లో భర్తీ చేసిండు నిరుద్యోగులకు అవకాశం కల్పించిండు రాబోయే రోజుల్లో ఇంకెన్నో కార్యక్రమాలు ప్రజలకు మేలు జరిగే కార్యక్రమాలు ఇవాళ రేషన్ కార్డులు పంపి కార్యక్రమం జరుగుతుంది రైతులకు మేలు చేసే కార్యక్రమాలు ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మా బోనగిరి పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో సందర్భాలలో నేషనల్ హైవే లో బోనగిరి ప్రాంతంలో సింగనగూడం అలాగే ఎయిమ్స్ హాస్పటల్ దగ్గర అండర్ ప్రోస్ లేకపోవడంతో యాక్సిడెంట్స్ కాకుండా ముందుండి పోరాటం చేసిన నాయకులు ఇవాళ టెండర్ ప్రాసెస్ కూడా జరిగింది పనులు జరుగుతాయి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో హెచ్ఎండినిధులతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు బోనగిరి టౌన్ గాని మండలాలు గాని అభివృద్ధి కొరకు పోరాటం చేస్తుండు కాబట్టి ప్రతి మండల టౌన్ బూత్ స్థాయి కమిటీలతో పటిష్ట ప్రస్తామని రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి నాయకత్వంలో పని చేస్తామని తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సామల రవీందర్ సుబ్బుర్ సినిమాస్ సేవాదళ్ మండల నాయకులు బత్తిని జితేందర్ మాజీ కౌన్సిలర్ డిఎన్ చారి భువనగిరి పట్టణ సేవాదళ్ అధ్యక్షులు ఠాగూర్ ప్రకాష్ జనరల్ సెక్రెటరీ వేషాల ఉమా కాంత్ సోమ రవీందర్ రెడ్డి నరసింహ ఎండి జానీ లక్ష్మీనారాయణ స్వామి ధర్మకర్త కానుగంటి ప్రేమ్ కుమార్ రాజేష్ రాజశేఖర్ జల్తారాజు సురేందర్ రాజు గౌడ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక వనమహోత్సవం లో భాగంగా 300 మొక్కలను నాటడం జరిగింది



**జన సముద్రం న్యూస్ జూలై 16 నల్గొండ జిల్లా. పీ.ఏ. పల్లి**
తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన వనమహోత్సవం. లో భాగంగా, పి.ఏ.పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో 1,500 ఈత మొక్కల నాటే లక్ష్యంలో భాగంగా 300 మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్. శ్రీనివాస్, ఎస్.ఐ మరియు సిబ్బంది సమక్షంలో నిర్వహించబడింది.







## ఎస్సై చిరంజీవి బిజెపి నాయకులు సన్మానం చేస్తారు.

**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )**
జగిత్యాల జిల్లా కోరుట్ల ఎస్సై బాధ్యతలు స్వీకరించిన చిరంజీవి కోరుట్ల పట్టణ బీజేపీ బీజేవైఎం తరుపున సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణశాఖ అధ్యక్షులు బింగి వెంకటేష్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సూదవేనీ మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శులు, చెట్లపల్లి సాగర్ ఎర్ర రాజేందర్,ఉపాధ్యక్షులు కంతం ఉదయ్, అక్కేనపల్లి వెంకటరమణ, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయిచంద్, కార్యదర్శులు రాధారం సత్యనారాయణ, అందుర్తి రమేష్, ఎం ఎస్ అక్మల్, దమ్మ సంతోష్, ఎడవెల్లి సాయి, బిజెపి బీజేవైఎం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ(బిజెపి) స్థానిక సంస్థ ఎన్నికల సన్నాహక సమావేశం

- మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన
- ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి
- హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురాల లక్ష్మారెడ్డి
- రాష్ట్ర బీసీ కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్



**జనసముద్రం న్యూస్ జులై 16 ఎల్కతుర్తి మండలం**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎస్ఎంఆర్ ఫంక్షన్ హాల్ నందు స్థానికసంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం మండల బిజెపి అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, హుస్నాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గురాల లక్ష్మారెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి ఎర్రగొల్ల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుడితాడి చిరంజీవిలు హాజరైనారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ స్థానికసంస్థల ఎన్నికలలో మండలం లోని అన్ని గ్రామాలలో వార్డ్ మెంబర్, సర్పంచ్ జడ్పిటిసి స్థానాలను గెలిచే అవకాశముందని, కేంద్రమంత్రి బండిసంజయ్ కుమార్ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కి ఎనలేని కృషి చేస్తున్నారని ప్రజలు కాంగ్రెస్, తెరాస పట్ల విసిగి పోయి ఉన్నారని భారతీయ జనతా పార్టీ తరపున నిలబడిన ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవడానికి ప్రయత్నించాలని, గ్రామాలలో కాషాయపుజెండా ఎగురవేయాలని అన్నారు. గుర్రాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలదాహార్తి తీర్చేందుకు బోర్లు,నడవడానికి కూడా దారిలేని ఊర్లలో సిసి రోడ్లు కమ్యూనిటీ హాల్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అభివృద్ధి పథంలో కరీంనగర్ ముందుందని వివరించారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు మాజీ సర్పంచులు శక్తి కేంద్ర ఇంచార్జి లు, బూత్ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా పాలన ప్రభుత్వంలో కనీసం చెత్త తీసే పరిస్థితి లేదు.





**( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**
జగిత్యాల, ప్రజాపాలన పేరుతో అధికారం లో కొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో చెత్త తీసే పరిస్థితి లేదని తాజా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత సురేష్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం రఘురాముల కోట గ్రామంలో నాయకులతో కలిసి శ్రమ దానం చేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో కనీసం చెత్త తీసే పరిస్థితి లేని ఈ ప్రజా ప్రభుత్వం అందుకే మా నాయకుల తో కలిసి చెత్త తీసే కార్యక్రమం పెట్టుకునమని దీనితోనైనా ప్రభుత్వానికి కన్ను విప్పు కలగాలని అన్నారు. అవగాహన లేని రేవంత్ రెడ్డి పాలన వల్ల గ్రామాలు అని అస్తవ్యస్తంగా ఉన్నాయని అన్నారు. పల్లెలే దేశానికి పట్టు కొమ్మలని గాంధీజీ కన్నా గ్రామ స్వరాజ్యం కెసిఆర్ హయాంలో నెరవేరిందని అన్నారు. బి.ఆర్.ఎస్ హయాంలో పల్లె ప్రగతి కార్యక్రమంతో ప్రతి రోజు చెత్త సేకరణ దోమల స్ప్రే డ్రైనేజీ లు తీయడం వల్ల గ్రామాలు అద్దంలా మెరిసేవి అని అన్నారు కరోనా లని మహమ్మారిని ఎదురుకున్నాము అంటే పల్లె ప్రగతి వల్లే అని అన్నారు. రాష్ట్రంలో దాదాపు 20 నెలల నుండి సర్పంచ్ లు లేక బల్బు పెట్టే పరిస్థితి లేదని,గ్రామ పంచాయతీ కార్యదర్శులకు పని భారం పెరిగి ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. పెండింగ్లో ఉన్న సర్పంచ్ ల బిల్లు లు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెసిఆర్ హయాంలో ప్రతి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ఇచ్చి తడి చెత్త పొడి చెట్టి వేరు వేరుగా చేసి చెత్త తీసుకుపోయేవారని, కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం ట్రాక్టర్ లో డీజిల్ పోసే స్థితిలో లేదు బ్లీచింగ్ పౌడర్ కొనే పరిస్థితి లేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం పేరిట సంబరాలు చేసుకుంటుంటారు కానీ ఇప్పటికీ ఒక్క మొక్క కూడా నటలేదు కేసీఆర్ గారి హయాంలో నాటిన మొక్కలే ఉన్నాయని కనీసం వాటికి నీరు పోసే స్థితిలో లేరని అన్నారు. ఈ ప్రభుత్వనికి ఈ పేద ప్రజల ఆరోగ్యం పై కనీస సోయి కూడా లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శానిటేషన్ చేసి సీజనల్ వ్యాధులు రాకుండా అరికట్టాలని అన్నారు. కెసిఆర్ నాయకత్వంలో ప్రజా ప్రతినిధులు అందరూ ప్రజలకు సేవకుల్ల పని చేసి తెలంగాణ ను అభివృద్ధి లో దేశంలోనే మొదటి స్థానంలో ఉంచమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రూరల్ మండల అధ్యక్షులు ఆనంద్ రావు మాజీ సర్పంచ్ లు బుర్ర ప్రవీణ్ గౌడ్ జక్కుల తిరుపతి ఎల్లా రాజన్న నాదెం శంకర్ గంగాధర్ రాజన్న మాజీ ఎంపీటీసీ చిత్తారి స్వప్న శ్రీనివాస్, సీనియర్ నాయకులు కమలాకర్ రావు, హరీష్, అది రెడ్డి, అరె రాజేందర్, ధర్మయ్య, గంగన్న, మహిళలు బస భాగ్య, లక్ష్మీ, రామ, తేజ, లక్ష్మీ, రాజవ్వ బి.ఆర్.ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పింగల్ అన్న సేవాదళ్ ఆధ్వర్యంలో నిత్య అవసర సరకుల వితరణ



**యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.16) జనసముద్రం న్యూస్**
బీబీనగర్ పట్టణంలో నిరుపేద కుటుంబమైన నల్ల పాండు తల్లి నల్ల మైసమ్మ ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,తమ వంతు సహాయంగా నిత్య అవసర సరకులు అందజేసిన పింగల్ అన్న సేవాదళ్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునాథ్ గౌడ్,పింగళ్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మొయిన్,తుమ్మల నర్సింహ రెడ్డి,ఎలుగు నరేందర్ రెడ్డి,కాసుల అజయ్ కుమార్ గౌడ్.

# వాత్సల్య ఫార్మసీ కళాశాలలో కాన్వకేషన్ డే సెమినార్....

- ఘనంగా వాత్సల్య ఫార్మసీ కళాశాలలో స్నాతకోత్సవ వేడుకలు







**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**
భువనగిరి మండలంలోని అనంతరం గ్రామంలో గల వాత్సల్య ఫార్మసీ కళాశాలలో కాన్వకేషన్ డే ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వాత్సల్య ఫార్మసీ కళాశాల ఫౌండర్ దరిపల్లి అనంతరాములు గారి చిత్రపటానికి నివాళు లర్పించిన వాత్సల్య కళాశాల చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్. కాన్వకేషన్ డే సందర్భంగా వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ వాత్సల్య లో విద్యను అభ్యసించిన విద్యార్థినీ విద్యార్థులు వారి చదువుతోపాటు ఫార్మసీ రంగంలో నిర్వహిస్తున్న వివిధ ఫార్మా ఫెస్ట్ లలో పేపర్ ప్రజెంటేషన్లు మరియు సెమినార్లలో పాల్గొనాలని అన్నారు. విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం పెంపొందించుకోవాలని అన్నారు. బీఫార్మసీ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క విద్యార్థి ఒక ఎంటర్ప్రెనేరుగా ఎదగాలని, వారి ఉపాధి పొందుతూ పలువురికి ఉపాధి కల్పించాలని, ఫార్మా కంపెనీలు స్థాపించాలని, అంతేకాక నూతన ఫార్మాడ్రగ్స్ ని కనిపెట్టాలని అన్నారు. ప్రపంచాన్ని వనికించిన కోవిడ్ మహమ్మారి నుండి మానవాళిని కాపాడడానికి మొట్టమొదటిగా వ్యాక్సిన్ కనిపెట్టింది భారత్ బయోటెక్ మన భారత ఫార్మసిస్టులే అని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మన హైదరాబాద్ ఇప్పుడు ఫార్మా హబ్ గా ఉన్నదని చెప్పి అన్నారు. బీఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు మంచి ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పి అన్నారు. వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వడంలో మా కళాశాల ఎప్పటికీ ముందుంటుందని, మరియు ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని ప్రతి సంవత్సరం క్యాంపస్ ప్లేస్మెంట్స్ , జాబ్ మేళాలను నిర్వహించి విద్యార్థులందరికీ ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నామని అన్నారు. ఈ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ మెడికల్ కళాశాల, భువనగిరి నుండి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మణరావు హాజరైనారు. అనంతరం కళాశాలలో బీఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు స్నాతకోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కాన్వకేషన్ డే ని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా అతిథులు మరియు తల్లిదండ్రుల మధ్య జరుపుకొని ఈ నాలుగేళ్ల బీఫార్మసీ కోర్సులో వారి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. బీఫార్మసీ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ మరియు పట్టాలను ముఖ్య అతిథి డాక్టర్ లక్ష్మణరావు మరియు కళాశాల చైర్మన్ శ్రీ దరిపల్లి నవీన్ కుమార్, ట్రెజరర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ఇంచార్జ్ ప్రిన్సిపల్ శ్రీధర్ బాబులు విద్యార్థులకు పట్టాలను అందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దేవరకొండలో ఘనంగా యువజన నైపుణ్యాల దినోత్సవం




**జన సముద్రం న్యూస్ జూలై 16 నల్గొండ జిల్లా. దేవరకొండ**
మేరా యువభారత్ ఆధ్వర్యంలో ప్రపంచ యువజన నైపుణ్యాల దినోత్సవం వేడుకల్ని దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ట్రైబల్ కాలేజీలో స్కిల్ డెవలప్మెంట్ పై వ్యాసరచన పోటీలు నిర్వహించారు విజేతలకు బహుమతులు అందజేశారు ఈ పోటీల్లో 80 మంది పాల్గొన్నారు స్పోర్ట్స్ అధ్యక్షుడు ఎన్వీటీ మాట్లాడుతూ 2014లో ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్నీ ప్రకటించింది అన్నారు

జనసముద్రం న్యూస్



# లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ :మరియు మొక్కలు నాటే కార్యక్రమం







- సమాజ సేవకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలి...అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్
- మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుదాం... రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్

**జనసముద్రం అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలం 16 జులై**

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో వీరబల్లి మండల కేంద్రంలో ఉండే మోడల్ ప్రైమరీ స్కూల్ లో వీరబల్లి వాస్తవ్యులు నాగరాజ ఆర్థిక సహాయంతో పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు,పెన్సిల్స్ పంపిణీ చేసి అనంతరం మొక్కలు నాటడం జరిగిందని అధ్యక్షుడు లయన్ పి.శ్యామ్ తెలిపారు.
అనంతరం దాత వీరబల్లి వాస్తవ్యులు నాగరాజ మాట్లాడుతూ నా సొంత ఊరిలో నేను చదువుకున్న మోడల్ ప్రైమరీ స్కూల్ లో నా వంతుగా ఈరోజు పిల్లలకు నోట్ బుక్స్,పెన్స్,పెన్సిల్స్ పంపిణీ చేసి,అనంతరం మొక్కలు నాటినందుకు చాలా సంతోషంగా ఉందని అలాగే రాబోయే రోజులలో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికినావంతుసహాయసహకారాలుఅందజేస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ లయన్ షేక్.మహమ్మద్,కోశాధికారి లయన్ కె.మనోహర్ రాజు,లయన్యస్.షంషీర్వలి,లయన్టి.రామాంజనేయులు,స్కూల్ టీచర్స్ రెడ్డప్ప రెడ్డి,శివరామరాజు, చెన్నకృష్ణ,నాగేంద్రమణిమరియుసిబ్బందిపాల్గొన్నారు.

# షేక్ మదర్ సాహెబ్ కి 77 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కోమెర దుర్గారావు.



**జనసముద్రంన్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 16.**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల మున్సిపల్ చైర్మన్ షేక్ మదర్ సాహెబ్ ను మంగళవారం నాడు ( ది 15.07.2025 ) జన్మదిన సందర్భంగా కలిసి 77 వ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు .

# మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో మధ్యవర్తిత్వం పై అవగాహన ర్యాలీ



**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 16:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం నేడు అనగా బుధవారం నాడు (ది 16.07.2025 ) మధ్యవర్తిత్వం పై అవగాహన కల్పించడం కోసం ఉదయం 9:00 గంటలకు మాచర్ల న్యాయస్థానాల ప్రాంగణం నుండి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల వరకు మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించబడుతుందని ది 15.07.2025 నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా శ్రీనివాస కళ్యాణం చైర్మన్ కం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల వారు తెలిపారు.

# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి:ఎస్.ఎఫ్.ఐ

- మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో 700 మంది విద్యార్థులతో కలెక్టరేట్ ముట్టడి
- అనంతరం కలెక్టరేట్ కార్యాలయంలో ఏవో కు వినతి పత్రం అందజేత

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూలై 16**



మహబూబాబాద్ జిల్లా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలి ఎస్.ఎఫ్.ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు గందసిరి జ్యోతి బసు, పట్ల మధు డిమాండ్ చేశారు...
ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో బస్టాండు నుండి కలెక్టరేట్ వరకు 700 మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన నిర్వహించారు.. అనంతరం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు .
ఈ సందర్భంగా మాట్లాడుతూ...
గత మూడు నాలుగు సంవత్సరాలుగా స్కాలర్షిప్లు విడుదల కాకపోవడం వల్ల పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అన్నారు గత ప్రభుత్వం లాగానే ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తుందని మండిపడ్డారు.. స్కాలర్షిప్లు రాకపోవడం వల్ల విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్లో ఉన్న ఎనిమిది వేల కోట్ల స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సెక్రటేరియట్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.. మహబూబాబాద్ జిల్లాలోని కాలేజ్ హాస్టల్కు సొంత భవనాలు నిర్మించాలని వారు అన్నారు.. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త, జిల్లా నాయకులు గుండ్ల రాకేష్, కొలిపాక వీరేందర్, పెద్దపులి బాసు, ఉదయ్, పవన్, గణేష్, వంశీ వరుణ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విష్ణుపూరి లో దాదాపు 60 లక్షల రూపాయలతో నాలా పనులు ప్రారంభించిన శ్రవణ్

**మల్కాజిగిరి,జనసముద్రం న్యూస్ జూలై 16**

మల్కాజిగిరి కార్పోరేటర్ శ్రవణ్ విష్ణుపూరి కాలనీ లో 60 లక్షల అదనపు నిధులతో నాలా పనులను చెప్పటం జరిగింది.
గతం లో దాదాపు 1.5 కోట్ల రూపాయలతో చెప్పట్టిన నాలా పనులకు అదనంగా చెప్పట్టిన ఈ పనితో దాదాపు ఆర్. కే నగర్ సీసీపీల్ నుండి సర్దార్ పటేల్ నగర్ వరకు పూర్తి స్థాయిలో నాలా పని పూర్తి కానుంది. వినాయక చవితి కన్నా ముందే ఈ పనులు పూర్తి చెయ్యాలనిఅధికారులకుకార్పొరేటర్శ్రవణ్ సూచించారు. అదే విధంగా జి.ఎన్.ఆర్ మేఘన వద్ద ప్యాచ్ వర్క్ పూర్తి చెయ్యాలని సూచించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో డి ఈ మహేష్, ఏ ఈ నవీన్, రమేష్, నాని, శ్రీనివాస్, వెంకటలష్మి, నందు యాదవ్, ఉజ్వల, నాని తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకానికి చింత పండుసిద్ధం వెలుగు డిపార్ట్మెంట్ జి. కె. వీధి




**జనసముద్రం న్యూస్, జూలై 16**

అల్లూరి జిల్లా గూడెం మండలం, మంగళపాలెం గ్రామంలో వెలుగు( డ్వాక్రా) ద్వారా గుజ్జు,పిక్కతీసిన చింత పండు, కిలో ప్యాకెట్ చేసి అమ్మకానికి సిద్ధం కొనుగోలు చేసే వారికి మంచి అవకాశం చింత పండు అందుబాటులో న్యాయబద్ధమైన ఖరీదుదొరికే అవకాశం లభించును.చింత పండు అవసరం అనుకున్న వారు గూడెంవెలుగు ఆఫీస్, నకు సంబందించిన అధికారులను సంప్రదించండి. మీకుకావలిసినంత చింతపండు వాళ్ళు డబ్బులకు అందించ గలరు.
ఈ విషయం మంగళపాలెం లో, చింత పండు ప్యాకెట్, రూపం లో తయారుచేస్తున్న డ్వాక్రా మహిళలు(వెలుగు) సిబ్బంది. సీసీ లు పత్రిక మూలముగా తెలియ జేయటం జరిగింది.


# విష్ణుపూరి లో దాదాపు 60 లక్షల రూపాయలతో నాలా పనులు ప్రారంభించిన శ్రవణ్

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 16**

మల్కాజిగిరి కార్పోరేటర్ శ్రవణ్ విష్ణుపూరి కాలనీ లో 60 లక్షల అదనపు నిధులతో నాలా పనులను చెప్పటం జరిగింది.గతం లో దాదాపు 1.5 కోట్ల రూపాయలతో చెప్పట్టిన నాలా పనులకు అదనంగా చెప్పట్టిన ఈ పనితో దాదాపు ఆర్. కే నగర్ సీసీపీల్ నుండి సర్దార్ పటేల్ నగర్ వరకు పూర్తి స్థాయిలో నాలా పని పూర్తి కానుంది. వినాయక చవితి కన్నా ముందే ఈ పనులు పూర్తి చెయ్యాలనిఅధికారులకుకార్పొరేటర్శ్రవణ్ సూచించారు. అదే విధంగా జి.ఎన్.ఆర్ మేఘన వద్ద ప్యాచ్ వర్క్ పూర్తి చెయ్యాలని సూచించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో డి ఈ మహేష్, ఏ ఈ నవీన్, రమేష్, నాని, శ్రీనివాస్, వెంకటలష్మి, నందు యాదవ్, ఉజ్వల, నాని తదితరులు పాల్గొన్నారు.




# ఏజెన్సీ ప్రాంతాలలో జిల్లా వైద్యాధికారి సుడిగాలి పర్యటన

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ ,జూలై.16**



మహబూబాబాద్ జిల్లా లో వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు.
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ ఏజెన్సీ ప్రాంతంలోని కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రపరిధిలోనిదుబ్బగూడం,కామారం,మర్రి గూడెం, కోమట్ల గూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క రికార్డులను పరిశీలించి తగిన సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ**

ఈ వర్షాకాలం సీజన్లో ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల పైన అవగాహన కల్పించే కార్యక్రమాలను క్షేత్రస్థాయిసిబ్బంది కల్పించాలని వారికి అవసరమైన సలహాలుసూచనలనుఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతాలలో నివసించే ప్రజలకు కీటక జనిత వ్యాధుల పైన అవగాహన కల్పించి ఒకవేళ ఎవరికైనా మలేరియా, డెంగ్యూ, పాజిటివ్ నిర్ధారణ అయితే వారికి పూర్తిస్థాయి చికిత్స అందించలని ఆయన తెలిపారు.
అంతేకాకుండా అసంక్రమణ వ్యాధుల పైన 30 సంవత్సరములుదాటిన వారందరికీ రక్తపోటు,షుగర్ వ్యాధుల పైన స్క్రీనింగ్ చేసి ఒకవేళ నిర్ధారణ జరిగినట్లయితేవారిక్రమం తప్పకుండా మందులను అందించాలని ఆయన పేర్కొన్నారు, ఆయుష్మాన్ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి లు గ్రామాలలో క్యాంపులను ఏర్పాటు చేసి ఆర్డిటి పరీక్షలను నిర్వహించాలని తెలిపారు.
అనంతరం కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిన్నటి దినము ప్రసవించిన బాలింత రాలు యొక్క ప్రసవానంతరం తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలను అందించారు.
ఈ కార్యక్రమంలో కోమట్ల గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సాయినాథ్, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్ ఆరోగ్య విద్యా బోధకులు కేవీ రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ సూపర్వైజర్ రత్నకుమారి స్థానిక ఎమ్మెల్యే హెచ్. పి. లు ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి డయాగ్నొస్టిక్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**జనసముద్రం న్యూస్.జూలై 16,హుజురాబాద్**

హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం మంగళవారం నిర్వహించడం జరిగింది. హుజురాబాద్ పట్టణం వాసవి డయాగ్నొస్టిక్ సెంటర్ హాస్పిటల్ నుంచి డాక్టర్ అర్చన వైద్య సేవలు నిర్వహించారు .ఈ సందర్భంగా దాదాపు 90 మంది మహిళలకు ఉచితంగా సీ బీపీ టెస్ట్ ,బిపి, షుగర్ టెస్ట్ నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగింది .వర్షాకాలం దృశ్య జ్వరాలు పట్ల అవగాహన కల్పిస్తూ బాల వికాస కో ఆర్డినేటర్స్ రజిత,కళ్యాణి,హైమావతిజాగ్రత్తగాఉండాలనిపేర్కొన్నారు . ఈ ఉచిత వైద్య ఆరోగ్య శిబిరంలో ఆశా వర్కర్స్ తిరుమల ,ప్రేమలత, సిస్టర్ రక్షిత ,మానస, కార్యదర్శి , కారోబార్ తదితరులు పాల్గొన్నారు

# అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం ముసుగులో దళితుల అస్తిత్వంపై దాడి -దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్

**జనసముద్రం న్యూస్ ,జూలై.16**

బిజినేపల్లి : కొందరు మతోన్మాదులు అంబేడ్కర్ విగ్రహాం ధ్వంసం ముసుగులో దళితుల అస్థిత్వం పై దాడి చేస్తున్నారని దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్ అన్నారు. మండలంలోని లింగసానిపల్లిలో సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఆవిష్కరించని అంబేద్కర్ విగ్రహాం చేతి వేలును ధ్వంసం చేసినట్లు తెలుసుకొని
మంగళవారం వివిధ కుల సంఘాల నాయకులు, బీఎస్పీ నాయక లతో కలిసి ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెల గులు నింపిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాళ్ళతో కొట్టి చేయి విరగొట్టి అవమాన పర్చడం బాధకరమన్నారు. అగ్ర వర్ణాల కింద నలిగిపోత ఉన్న నిమ్నజాతుల క్షేమం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగంలో ఎన్నో హక్కులు కల్పించి గౌరవం కల్పించిన మహానీయుడి విగ్రహాం పై దాడి చేసి ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు వ తతత్వ భావాలతో ప్రేరేపించి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయించి శాంతియుతంగా ఉన్నా



లింగసానిపల్లిలో ధ్వంసం చేసిన అంబేడ్కర్ విగ్రహం ధర్నా చేపట్టి మాట్లాడుతున్న దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్

పల్లెల్లో మత, కుల చిచ్చు పెడుతుందని ఆరోపించారు.
మతాల కన్నా మానవత్వం ముఖ్యమని చెప్పిన అంబేడ్కర్అందరికీఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రపంచ దేశాలు ఆయన రచించిన రాజ్యాంగాన్ని కొనియాడుతుంటే ఇక్కడ అవహేళన చేయడం ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలఎదుగుదలనుసహించకపోవడమే నని ఆరోపిం చారు. విగ్రహం ధ్వంసం చేసినందుకు నిరసనగా బుదవారం మండల వ్యాప్తంగా బంద్ పాటించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కెశ్రీనివాస్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అలాగే గ్రామాల్లోని చౌరస్తాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవాలని ఎస్ఐ గ్రామస్తులకు సూచించారు. అంబేడ్కర్ వి గ్రహం ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని వివిధ సంఘాల నాయకులతో కలిసి ఎస్ఐ కె.శ్రీనివాస్కు పిర్యాదు చేశారు. నిరసన వక్తం చేసిన వారిలో బీఎస్పీ జిల్లా నాయకుడు కొత్తపల్లి కుమార్, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు కరిగళ్ల దశరథం, విల్సన్, మంగి రాజు, ఏఐటీయూసీ నాయకుడు అశోక్, నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగు సోదరుడికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా బ్యాటరీ సైకిల్ అందజేశారు.

జనసముద్రం న్యూస్ పామర్రు ప్రతినిధి.జులై.16:

పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కాజ గ్రామానికి చెందిన చిలిమూరి విజయ్ బాబు దివ్యాంగు సోదరుడికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా చేతుల మీదుగా బ్యాటరీ ఛార్జింగ్ ట్రై సైకిల్ ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, యార్లగడ్డ శ్రీనివాసరావు, కొక్కిలికడ్డ బ్రూస్ లీ , నాగేంద్రం, కలపాల యెహోన్, జువనపూడి శ్యామ్, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు



అభిమానులు పాల్గొన్నారు.

## సోషల్ వెల్ఫేర్ హాస్టల్ ను తనిఖీ చేసిన మాచర్ల తాసిల్దార్ బి.కిరణ్ కుమార్.





జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి,జూలై 16.

పల్నాడుజిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మాచర్ల మండలం తాసిల్దార్ బి. కిరణ్ కుమార్ మాచర్ల పట్టణంలోని సోషల్ వెల్ఫేర్ హాస్టల్ నందు తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా మాచర్ల పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ తనిఖీలలో అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ వార్డెన్ టీవీ సుజాత కుమారి తో కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఆ సమయంలో భోజనం ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు పరిశీలించి విద్యార్థులతో ముఖాముఖి సమస్యల గురించి చర్చించారు. అదేవిధంగా హాస్టల్ వార్డెన్ వాచ్మెన్ ఇతర సిబ్బందికి పలు సూచనలు జారీ చేయడం జరిగింది.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం:గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.16.

గుడివాడ 8,9 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే

ఏడాదిపాలనలో ప్రభుత్వ సంక్షమ,అభివృద్ధి పనులను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే రాము

పేద వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యమని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

గుడివాడ పట్టణంలోని 8,9 వార్డుల్లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాము మంగళవారం ఉదయం నిర్వహించారు.

పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము.... ఏడాది కూటమి పాలనలో అందించిన సంక్షేమం, చేసిన అభివృద్ధికార్యక్రమాలనుప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందచేశారు.

ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానంటూ ఎమ్మెల్యే రాము భరోసా ఇచ్చారు.

అనంతరం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... .ప్రతి ఇంటికి సంక్షేమాన్ని తీసుకెళ్లన్నదే చంద్రబాబు సంకల్పమన్నారు. రాష్ట్రం మెరుగైన పాలన వైపు ముందడుగు వేస్తోందన్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించడానికి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము తెలిపారు.చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజల భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తామన్నారు. దేశానికి తలమానికంగా నిలిచేలా సుపరిపాలన అందించటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే రామ పునరుద్ఘాటించారు.

ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, టిడిపి నాయకులు లింగం ప్రసాద్,పోలాసి ఉమా, చేకూరు జగన్మోహన్రావు, గోకవరపు సునీల్, సర్కార్, మున్వీర్ , రఫీ, గద్దం దాస్ ,పట్టపు చిన్న, జబీన్, సత్య సాయి, మహేష్, సురేంద్ర, దేశ పోగు ఇమ్మానుయేలు, ఆదినారాయణ.....8వార్డు టిడిపి నాయకులు ఆరేపల్లి పండు, వడ్డాది నాగరాజు, వాసుపల్లి శారద, కొమ్ము సుబ్రమణ్యం, మీనా, తోట వెంకటేష్, చీకటి శేషు, వడ్డాది మహేష్, ఏడుకొండలు, నేక్కల శ్రీనివాసరావు, గుర్జాపు రాంబాబు.....9వ వార్డు టిడిపి నాయకులు పెద్దింటి రమేష్, పొగిరి రమణ, పవన్ ఆదిత్య, కునుకు మోహన్ మురళి, ఓలేటి రమేష్, జీ.కృష్ణారావు, గుడివాడ పట్టణంలోని పలువురు టిడిపి నాయకులు, అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసిన టౌన్ ప్రెసిడెంట్.





జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 16
ద్వారకాతిరుమల మండల ప్రతినిధి.

ద్వారకాతిరుమల గ్రామ పార్టీ అధ్యక్షులుగా నియమించినందుకు పాకనాటి శేషుబాబు గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు నల్లజర్ల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆయన కు బొకే మరియు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ మీపై పెట్టిన నమ్మకాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని పార్టీ అభివృద్ధికి అందర్నీ కలుపుకుని ముందుకు సాగాలని అని అన్నారు నాపై నమ్మకం ఉంచి నాకు ఈ పదవి ఇచ్చినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు ఓం ప్రకాష్, తేలు భరత్, బొండాడ సత్తిబాబు, మోయ్య శివకుమార్, రాజు మరియు కుటమి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత,

జనసముద్రం న్యూస్ భీమారం జులై 16:

అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్టు భీమారం ఎస్సై కె. శ్వేత తెలిపారు, భీమారం ఎస్సై కె .శ్వేత మాట్లాడుతూ మంగళవారం రోజున ఉదయం నాలుగు గంటలకు పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా భీమారం గ్రామానికి చెందిన మచ్చ రమేష్ ట్రాక్టర్ లో మట్టి తరలిస్తుండగా పోలీస్ సిబ్బంది ఆపి విచారించగా ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తున్నాడని, ప్రభుత్వ అనుమతి లేనిదే మట్టి తరలించరాదని కాబట్టి మట్టి అక్రమంగా తరలిస్తున్న మచ్చ రమేష్ పై కేసు నమోదు చేసినట్టు తెలిపారు

## మోడల్ స్కూల్లో విద్యార్థునుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వార్డెన్ సౌరి భాయ్

## వార్డెన్ సౌరిభాయ్ ని చితకబాదిన విద్యార్థినుల తల్లిదండ్రులు

జనసముద్రంన్యూస్,జూలై 16 :

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మోడల్ హైస్కూల్లో హాస్టల్లోని విద్యార్థినిల పట్ల అసభ్యకరంగాప్రవర్తిస్తుందంటూబాలికలతల్లిదండ్రులు వార్డెన్ సౌరి బాయి ని చితకబాదారు..

హాస్టల్లో విద్యార్థులను పట్ల యూట్యూబ్లో బూతు బొమ్మలు చూపిస్తుందని, బాలికలను బయటకు తీసుకెళ్లడమే కాకుండా బయట వ్యక్తులను లోపలికి తీసుకురావటం, తనుచెప్పింది చేయాల్సిందేనని హాస్టల్లో ఉంటున్న బాలికలను బెదిరిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు...

సౌరి భాయ్ పిల్లలు స్నానాలు చేసేటప్పుడు ఫోటోలు తీయటం, నా మాట వినకపోతే మీ తల్లిదండ్రులకు ఫోన్‌చేసిమీపట్లఅసభ్యకరంగా చెప్తానని బెదిరించడం జరుగుతుందని అన్నారు. గతంలో పలుమార్లు స్కూల్ ప్రిన్సిపాల్ నయోమికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తల్లిదండ్రులు తెలుపుతున్నారు..



సౌరిభాయిపైగతంలో పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.. మోడల్ స్కూల్లో సీటువచ్చినబాలికలనుహాస్టల్లోచేర్చాలంటేభయమేస్తుందని ఇప్పటికైనా ఇటువంటి వారిపై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు....

**ప్రిన్సిపాల్‌నయోమి,ఉన్నతాధికారులనిర్లక్ష్యమేసంఘటనకు కారణమా**

వార్డెన్ సౌరీ బాయ్ పట్ల హాస్టల్లో ఉంటున్న బాలికలు వారి తల్లిదండ్రులు పలుమార్లు ఫిర్యాదు చేసినా చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో ఆమె ఆగడాలు మరింత ఎక్కువ అయ్యాయి. గతంలోని మోడల్ స్కూల్లో సీట్లు కావాలంటే దొరకని పరిస్థితి ఉండేది, ప్రస్తుతం మోడల్ స్కూల్ లో చేర్చాలంటేనే తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి వచ్చింది. మోడల్‌స్కూల్‌లోనిసాయంత్రం బయట విద్యార్థులను బయటకు పంపే సమయంలో కొంతమంది యువత బైకులపైచక్కర్లుగొడుతూఆడపిల్లలపట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నా చూసి చూడన్నట్లు వ్యవహరిస్తున్నారు తప్ప స్కూల్ ప్రిన్సిపాల్, అధ్యాపకులు సైతం పట్టించుకున్న దాఖలాలు లేవు.. ఇప్పటికైనా ఉన్నత అధికారులు మోడల్ స్కూల్ పై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సమ్మెకు సంఘీభావం తెలిపిన - వైసీపీ -జేఏసీ -ఏఐటియుసి - రైతు సంఘం నాయకులు

జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జులై 16.

మున్సిపల్ఇంజనీరింగ్కార్మికులసమ్మెకు సంఘీభావం తెలిపిన వైసిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె.జిలాని మాలిక్, ఏఐటీయూసీ, రైతు సంఘం నాయకులు,పల్నాడు జిల్లా నరసరావుపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట సోమవారం రెండవ రోజు సమ్మెలో పాల్గొన్న కార్మికులు మాట్లాడుతూ

తమన్యాయమైన సమస్యలు,డిమాండ్లను పరిష్కరించే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తామని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు.తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనగిస్తామని ఉద్ఘాటించారు.ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం 2వ రోజుకు చేరుకుంది. రోడ్డుపై వంట వార్పు చేపట్టి కార్మికులు తమ నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సమ్మెకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే, వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు సమ్మెలో ఉంటే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని ప్రభుత్వం స్పందించి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వానికి కార్పొరేట్ల ప్రయోజనం కోసం పని చేయడం మినహా కార్మికులు సమస్యలు పట్టవని ఎద్దేవాచేశారు. జీఓ నెం.36 ప్రకారం వేతనాలు చెల్లించాలని,గత సమ్మె కాలంలో ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందాలు అమలు చేయాలని మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు రూ 7 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమ్మెకు వైసిపి పూర్తి మద్దతు ఉంటుందని ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం సాగించాలన్నారు. ఫెడరేషన్ జిల్లా





గౌరవఅధ్యక్షులు షేక్. సిలార్ మసూద్ మాట్లాడుతూ కార్మికులకు అనేక హామిలిచ్చి నమ్మించి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి కార్మికులప్రయోజనాలుపట్టడంలేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వం బాధ్యత అన్నారు. సమస్యలు పరిష్కరించాలని అనేక మార్లు ప్రభుత్వ పెద్దలకు విన్నవించామన్నారు.

జీతాల పెంపు విషయం ఆర్థిక శాఖతో చర్చిస్తామని చెప్పడంమినహా నిర్దిష్టమైన హామీలు ఇవ్వకపోవడం, క్యాటగిరీల నిర్ణయంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దకపోవడం, షరతులు లేని సంక్షేమ పథకాలు అమలు, 17 రోజుల సమ్మెకాలపు ఒప్పందాలకు జీఓలు జారీ గురించి ప్రస్తావించకపోవడంతో సమ్మె బాట పట్టామన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్ ముస్లిం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె.జిలాని మాలిక్ మాట్లాడుతూ కార్మికులు కరెంట్ పని చేస్తూ తీగలకే వేలాడబడిప్రాణాలుకోల్పోతున్నవారున్నారని,వరదలు , తుఫానులు, కరోనా వంటి ప్రకృతి బీభత్సవాలు సంభవించినప్పుడుతమకుటుంబాలనుచూసుకోకుండా కష్టాలలో ఉన్న ప్రజలకు తాగునీరు, కరెంట్ తదితర సేవలందించారని, గతంలో విశాఖ హుదూద్ తుఫాన్, ఇటీవల విజయవాడ వరద ముంపు ప్రాంతాలలో కార్మికుల సేవలు అందుకు నిదర్శనం అన్నారు.

ఏఐటియుసి.నరసరావుపేట ఏరియా కార్యదర్శి ఉప్పలపాటిరంగయ్యమాట్లాడుతూ భీమా,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, తల్లికి వందనం పథకం తో పాటుఅన్నిరకాలసంక్షేమపథకాలు వర్తింపజేయాలనీ, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఎటువంటి రాయితీలు లేవన్నారు.రైతు సంఘం నాయకులు సిహెచ్ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ

పెరిగిన పట్టణీకరణ జనాభా ప్రాతిపదికన కార్మికులను ఉద్యోగులను పెంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందనీ,జిఓ 36 ప్రకారం ఇంజనీరింగ్ కార్మికుల వేతనాలు పెంచాలన్నారు.గత సమ్మెకాలపు ఒప్పందాలను,తల్లికి వందనంతో సహ ప్రభుత్వ సంక్షేమ పథకాలను,రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాట్యూటీ అమలుచేయాలని,కారుణ్య నియామకాలు చేపట్టాలని సమ్మె శిబిరంలో కార్మికులు పలు అంశాలపై నినాదాలు చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు మరియు నరసరావుపేట అధ్యక్షులు, మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం కార్మికులు షేక్ చిన్న అల్లాబక్షు, సోమశేఖర్,కుంచాల శ్రీను, బాలాజీ సింగ్, బి.శ్రీను, కిరణ్ కుమార్,మురళి, సామ్రాజ్యం, ఏ. వెంకటేశ్వర్లు,గుంజి వాసు, ఖాదర్, షేక్ గౌస్, మాలిక్,సురేష్,షేక్‌సుభాని,ఇక్కుర్తిమస్తాన్‌రావు, భవనంవెంకటరమణ,రంగనాయకులు,కోటేశ్వరావు, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు అమృతాల వారి అద్భుత అన్నదానం

ముక్కా వారి పల్లె జనసముద్రం న్యూస్ జులై 16

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారి పల్లె పంచాయతీ అమృత వారి పల్లె తిరుపతి నుండి కడప రోడ్డులోని అమృతవారిపల్లె మొదటి స్పీడ్ బ్రేక్ ప్రక్కన సొంత భవనంలో నివాసముంటున్న ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగులు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ ప్రభుత్వ ఉద్యోగులు అమృతాల రామయ్య వారి మొదటి నెల పెన్షన్ మొత్తాన్ని ఒకరోజు అన్నదానం జరిపించాలి అన్న గొప్ప సంకల్పంతో 16 .07. 2025న అనగా నేడు మధ్యాహ్నం 12:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అద్భుతమైన మహోన్నత అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు ముక్క వారి పల్లె జాతీయ ప్రధాన రహదారి ప్రక్కన



తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం ప్రక్కన ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసి ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు అద్భుతమైన భారీ అన్నదాన కార్యక్రమం జరిపిస్తున్నట్లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి మరియు వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య ఫుడ్ ఏజెన్సీ ఆర్గనైజర్ పుల్లగంటి సిద్ధమ్మ జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు ఒక ప్రత్యేక ప్రకటనలో పత్రికారంగానికి తెలిపారు.

## నందివాడ మండలంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము 'సుపరిపాలనలో తొలి అడుగు' ఇంటింటి ప్రచారం

**- మండల కేంద్రమైన నందివాడ గ్రామంలో.... ఎమ్మెల్యే రాముకు ఘన స్వాగతం పలికిన ప్రజలు**

**-ఇంటింటికివెళ్తూఆత్మీయపలంకరింపులతో ప్రజలకు..**

**..కూటమి ప్రభుత్వ సుపరిపాలన వివరించిన ఎమ్మెల్యే**

**- ఇంటింటి ప్రచారంలో రాము వెంట పెద్ద సంఖ్యలో నడిచిన గ్రామస్తులు..**

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జులై.16.

మండలకేంద్రమైననందివాడగ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మంగళవారం సాయంత్రం నిర్వహించారు.

ముందుగా గ్రామంలోని స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహానికిఎమ్మెల్యే రాము నివాళులర్పించారు.గ్రామంలో వీధి వీధికి వెళ్లిన ఎమ్మెల్యే రాముకు స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికారు. ఇంటింటికి వెళుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ .... ఏడాది పాలనలో కూటమిప్రభుత్వంచేసినఅభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే రాము కరపత్రాలను అందజేశారు. ఇరు గ్రామాల్లో ఎమ్మెల్యే రాము పర్యటిస్తున్నంత సేపు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు ఆయన వెంట నడుస్తూ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

ఏడాది కూటమి పాలనలో గుడివాడ నియోజకవర్గంలోని గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో గుడివాడ అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు సాధించుకోస్తానని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్ మోహన్రావు, ఆరేకపూడి రామశాస్త్రులు, యార్లగడ్డ రవిబాబు, ప్రభాకర్ రెడ్డి, కోదండ రామయ్య, మురళి, ఉప్పల వెంకటేశ్వరరావు, సింగరాల రాధాకృష్ణ, ప్రదీప్, వేపంపట్ల దిలీప్, గద్దే సురేష్, సాల్మన్ రాజ్, రాజేష్, సింగవరపు ప్రభాకర్, కమలయ్య, తోట వెంకటేశ్వరరావు, అంజిరెడ్డి, మసిముక్కు వేణు.... నందివాడ గ్రామ నాయకులు చిత్రపోయిన సీతయ్య, దారం శ్రీనివాసరావు, నేరసు నాగరాజు, నంబూరి



రాకేష్, కొల్లు రమ్య, ఏడుకొండలు, మల్లిబోయిన అశోక్, తాడికొండ శ్రీను, పియ్యల నాగయ్య, మందపాటి నాగరాజు, యాదయ్య, రామనాయుడు, వీర్ల లోకేష్, కిరణ్ కుమార్ పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, టిడిపి శ్రేణులు, తదితరులు ఎమ్మెల్యే రాము వెంట ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

# నరసరావుపేటలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం

## ఎమ్మెల్యే డాక్టర్స్ చదలవాడ అరవింద్ బాబు స్థల పరిశీలన

**జనసముద్రం న్యూస్,పల్నాడు జిల్లా ప్రతినిధి ,జూలై 16.**

నరసరావుపేట నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వారి దీర్ఘకాల కల అయిన బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కీలకమైన అడుగులు పడుతున్నాయి. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నేపథ్యంలో, ఈ ప్రాజెక్టును వేగవంతం చేసేందుకు చురుకైన చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, నరసరావుపేటలోని పెద్ద చెరువు సమీపంలో రాజీవ్ గృహ కల్ప ప్రాంతంలో స్థల పరిశీలన చేశారు.గత కొన్ని దశాబ్దాలుగా, బీసీ సంఘాలు తమ సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఒక అధునాతన కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నాయి. ఈ డిమాండ్‌కు స్పందిస్తూ ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు ఈ ప్రాజెక్టును తన ప్రాధాన్యతలలో ఒకటిగా గుర్తించారు. స్థల పరిశీలన సందర్భంగా, ఆయన మాట్లాడుతూ, “బీసీ సంఘాల సంక్షేమం మరియు సామాజిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ద్వారా స్థానిక బీసీ సమాజానికి తమ సాంస్కృతిక,సామాజికకార్యక్రమాలనునిర్వహించుకునేందుకు సరైన వేదిక కల్పించబడుతుంది,” అని పేర్కొన్నారు.

**ప్రాజెక్టు వివరాలు**

స్థల పరిశీలన సమయంలో, పెద్ద చెరువు వద్ద రాజీవ్ గృహ కల్ప సమీపంలోని ఒక ఎకరం విస్తీర్ణంలో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం



స్థలం ఎంపిక చేయబడినట్లు సమాచారం. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు 5 కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేటాయించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ హాల్‌లో సుమారు 500 మంది సామర్థ్యం ఉండే విధంగా ఆధునిక సౌకర్యాలతో డిజైన్ చేయనున్నారు,
ఇందులో సమావేశ హాల్, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక, మరియు ఇతర సౌకర్యాలు ఉంటాయని తెలుస్తోంది.

**స్థానికుల స్పందన**

స్థానిక బీసీ సంఘ నాయకులు ఈ చర్యను స్వాగతిస్తూ, ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు చొరవను అభినందించారు. “ఎన్నో సంవత్సరాలుగా మేముఈకమ్యూనిటీహాల్‌కోసంఎదురుచూస్తున్నాము. ఈ ప్రాజెక్టు పూర్తయితే, మా సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలకు ఒక శాశ్వత వేదిక లభిస్తుంది,” అని స్థానిక బీసీ నాయకుడు ఒకరు తెలిపారు.

**ఎన్నికల హామీ నేపథ్యం**

2024 ఎన్నికల సమయంలో, చదలవాడ అరవింద్ బాబు తన మేనిఫెస్టోలో బీసీ సంక్షేమానికి సంబంధించిన పలు హామీలు ఇచ్చారు, ఇందులో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఒక ముఖ్యమైన అంశం. ఈ హామీని నెరవేర్చేందుకు ఆయన తీసుకుంటున్న చురుకైన చర్యలు స్థానికుల్లో ఆశాభావాన్ని కలిగిస్తున్నాయి. గతంలో ఈ ప్రాజెక్టు కోసం పలు సార్లు చర్చలు జరిగినప్పటికీ, ఆర్థిక మరియు భూ సంబంధిత సమస్యల కారణంగా ఆలస్యం జరిగింది. అయితే, ప్రస్తుతం ఎమ్మెల్యే చొరవతో పనులు వేగవంతమవుతున్నాయి.

**తదుపరి దశలు**

స్థల పరిశీలన తర్వాత, ఈ ప్రాజెక్టు కోసం డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ (DPR) తయారీ ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. ఈ రిపోర్ట్ ఆమోదం పొందిన తర్వాత, టెండర్ ప్రక్రియ మరియు నిర్మాణ పనులు మొదలవుతాయని అధికారులు తెలిపారు. 2026 చివరి నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి కావచ్చని అంచనా. నరసరావుపేటలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం స్థానిక బీసీ సమాజానికి ఒక వరంగా మారనుంది. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చొరవతో, ఈ ప్రాజెక్టు త్వరలోనే సాకారం కానుంది, ఇది స్థానిక సమాజంలో సామాజిక, సాంస్కృతిక చైతన్యాన్ని మరింత పెంపొందించే అవకాశం ఉంది.

# ఈశ్వర్ కళాశాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ పై అవగాహన సదస్సు.

**జనసముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 16.**

పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని కేసానుపల్లి పంచాయతీ పరిధిలో ఉన్న ఈశ్వర్ ఇంజనీరింగ్ కాలేజ్ పర్యవేక్షణలో నరసరావుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రసిద్ధ మోటివేషన్ స్పీకర్, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్, బిజినెస్ కోచ్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్ కె. శ్రీధర్ బాబు,ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్ అనే అంశంపై మోటివేషన్ స్పీచ్ ఇచ్చారు.

ఈ సందర్భంగా కె. శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఏం చదువుకున్నాం, ఏ ఉద్యోగం చేస్తున్నాం,ఏ రంగంలో ఉన్నాం అనేదాంతో సంబంధం లేకుండా, ప్రతి ఒక్కరికీతప్పకుండాఉండాల్సిననైపుణ్యంకమ్యూనికేషన్ అని తెలిపారు.

విద్యార్థులఅభిప్రాయాలను,ఆలోచనలను,ఐడియాలను, భావాలను పంచుకోవడానికి కమ్యూనికేషన్ స్కిల్స్‌చాలా ముఖ్యం అన్నారు. విద్యార్థుల మనసులో ఏముందో,ఏంఅనుకుంటున్నారో

స్పష్టంగా,సమర్థవంతంగా చెప్పగలగడం ఓ కళ, దానినే కమ్యూనికేషన్ స్కిల్ అంటారనీ తెలిపారు. సూటిగా, స్పష్టంగా, అవసరమైనప్పుడు కళాత్మకంగా మన భావాలు, ఆలోచనలు, ఆదేశాలు అయినా చెప్పగలగాలన్నారు. వ్యాపారాలు నిర్వహించే వారు కస్టమర్లతో ప్రభావవంతంగా మాట్లాడటానికి, ఉద్యోగాల్లో ఉన్న వారు ఉన్నతోద్యోగులతో తమ పనితీరు గురించి ఎఫెక్టివ్ గా చెప్పడానికి కమ్యూనికేషన్ స్కిల్ చాలా కీలకం అన్నారు. ఉద్యోగ





వృత్తిలో కొంత మంది టీమ్ ను ముందుండి నడిపించే నాయకుడికి ఉండాల్సింది కూడా ఇదేనని, అందుకే కమ్యూనికేషన్ స్కిల్ కు అత్యంత ప్రాధాన్యతఇస్తుంటారనీవిద్యార్థులకు తెలియజేశారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మరియు నరసరావుపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు షేక్ కరీం మోహిద్దీన్ మాట్లాడుతూ తమ కళాశాలలో రొటేరాక్ట్ క్లబ్ స్థాపించి, ఎప్పుడు ఎవరికైనా హెల్ప్ చేయడానికి పేదల కోసం పనిచేయడానికి
రోటరీ తరఫున తగు సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రభుత్వ వైద్యశాలలో డయాలసిస్ లు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కేంద్ర, రాష్ట్రా ప్రభుత్వాల తర్వాత పేద ప్రజలకు సేవా చేసే విషయంలో రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 కు ప్రత్యేక స్థానం ఉందని కొనియాడారు. మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ షేక్ మస్తాన్ షరీఫ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్.నజీమా మాట్లాడుతూ, వినడం కూడా నేర్చుకోవాల్సిన అంశం అని, ఎదుటివారు చెప్పేది శ్రద్ధగావింటేవాళ్లేంచెబుతున్నారోఅర్థం అవుతుందనీ, దానికి సరైన సమాధానం కూడా చెప్పగలుగుతాం అన్నారు. అలాగే అవసరమైన ప్రశ్నలు అడగడానికి కూడా వినడం ముఖ్యం అన్నారు.
మాట్లాడుతున్నప్పుడుమాటలే కాదు, శరీర కదలికలు కూడా చాలా ముఖ్యం అన్నారు.అవి మాటలను మరింత ఎఫెక్టివ్ గా మారుస్తాయనీ, ఎవరితో మాట్లాడుతున్నాంఅనేదిచాలాకీలకం అన్నారు.
ఎవరితోమాట్లాడుతున్నామోవారికి తగ్గట్లుగా పదాల ఎంపికఉండాలనీ,విద్యార్థులకు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరి భవనం మునీందర్ రెడ్డి, రోటరీ డైరెక్టర్లు ఎస్.కె.జిలాని మాలిక్,పాశం కృష్ణా రావు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌జి.నాగమల్లేశ్వర రావు, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు నాన్ టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం ముసుగులో దళితుల అస్తిత్వంపై దాడి

## -దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్

**జనసముద్రంన్యూస్, జూలై 16, బిజినేపల్లి :**

కొందరు మతోన్మాదులు అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం ముసుగులో దళితుల అస్థిత్వం పై దాడి చేస్తున్నారని దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్ అన్నారు.
మండలంలోని లింగసానిపల్లిలో సోమవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఆవిష్కరించని అంబేడ్కర్ విగ్రహంచేతి వేలును ధ్వంసం చేసినట్లు తెలుసుకొని మంగళవారం వివిధ కుల సంఘాల నాయకులు, బీఎస్పీ నాయక లతో కలిసి ధర్నా చేపట్టి నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో వెల గులు నింపిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని రాళ్ళతో కొట్టి చేయి విరగొట్టి అవమాన పర్చడం బాధకరమన్నారు. అగ్ర వర్ణాల కింద నలిగిపోత ఉన్న నిమ్నజాతుల క్షేమం కోసం, సమ సమాజ నిర్మాణం కోసం రాజ్యాంగంలో ఎన్నో హక్కులు కల్పించి గౌరవం కల్పించిన మహానీయుడి విగ్రహం పై దాడి చేసి ధ్వంసం చేసిన దుండగులను



లింగసానిపల్లిలో ధ్వంసం చేసిన అంబేడ్కర్ విగ్రహం ధర్నా చేపట్టి మాట్లాడుతున్న దళిత సంఘాల రాష్ట్ర నాయకుడు మంగి విజయ్

వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు వ తతత్వ భావాలతో ప్రేరేపించి ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయించి శాంతియుతంగా ఉన్నా పల్లెల్లోమత,కుల చిచ్చు పెడుతుందని ఆరోపించారు. మతాల కన్నా మానవత్వం ముఖ్యమని చెప్పిన అంబేద్కర్‌అందరికీఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రపంచ దేశాలు ఆయన రచించిన రాజ్యాంగాన్ని కొనియాడుతుంటే ఇక్కడ అవహేళన చేయడం ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలఎదుగుదలనుసహించకపోవడమేనని ఆరోపిం చారు. విగ్రహం ధ్వంసం చేసినందుకు నిరసనగా బుధవారం మండల వ్యాప్తంగా బంద్ పాటించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. విగ్రహం ధ్వంసం చేసిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కెశ్రీనివాస్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. అలాగే గ్రామాల్లోని చౌరస్తాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవాలని ఎస్ఐ గ్రామస్తులకు సూచించారు. అంబేడ్కర్ వి గ్రహం ద్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని వివిధ సంఘాల నాయకులతో కలిసి ఎస్ఐ కె.శ్రీనివాస్కు పిర్యాదు చేశారు. నిరసన వక్తం చేసిన వారిలో బీఎస్పీ జిల్లా నాయకుడు కొత్తపల్లి కుమార్, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకులు కరిగళ్ల దశరథం,విల్సన్,మంగిరాజు,ఏఐటీయూసీనాయకుడు అశోక్, నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**జనసముద్రం న్యూస్ జూలై 16**
**నల్గొండ జిల్లా. దేవరకొండ**

ఇటీవల ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స అనంతరం హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి ని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పరామర్శించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.
త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.
ఆయన వెంట పి.ఎ.సి.ఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, అర్వపల్లి నర్సింహ,సంకు కొండల్ రెడ్డి,బొడ్డుపల్లి మహేందర్,గోలి గిరి, తదితరులు ఉన్నారు.



# శామీర్ పేట్ లో ఐ కార్ బయాలజీక్స్ పరిశ్రమకు భూమి పూజ

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తారు.

**( జనహసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్)**

శామీర్‌పేట్‌లో ఐకార్ బయాలజిక్స్ పరిశ్రమకు భూమిపూజ.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి మంత్రులు వివేక్ వెంకటస్వామి, శ్రీధర్ బాబు పాల్గొన్నారు.
హైదరాబాద్ శామీర్‌పేట్‌లో నూతన ఐకార్ బయాలజిక్స్ పరిశ్రమ నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా కార్మిక మరియు మైనింగ్ శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు.
సందర్భంగా మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ
తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ముఖ్యంగా జీవశాస్త్ర రంగంలోపెట్టుబడులు,పరిశోధన, ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు సీఎం దూరదృష్టి ప్రశంసనీయం. ప్రాజెక్ట్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. శాస్త్రీయ పరిశోధనల విషయంలో తెలంగాణ రాష్ట్రం కీలక హబ్‌గా మారుతుంది అని పేర్కొన్నారు.
పరిశ్రమ విజయవంతం కావడానికి ప్రభుత్వం అన్ని రకాల సహకారం అందిస్తుందనీ, ఇది తెలంగాణను బయోటెక్నాలజీ రంగంలో దేశానికి మార్గనిర్దేశకంగా





తీర్చిదిద్దే అవకాశం కల్పిస్తుందని మంత్రి తెలిపారు.
డా. వివేక్ వెంకటస్వామి
మంత్రి కార్మిక మైనింగ్ శాఖ
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

# జిల్లా అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక సమావేశంలో ఎమ్మెల్యే.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూలై 16**
**ద్వారకాతిరుమల మండల ప్రతినిధి**




ఏలూరు జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా అభివృద్ధి కార్యచరణ ప్రణాళిక సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మినిస్టర్ రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ఇతర సహచర శాసనసభ్యులు తో కలిసి పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ద్వారకాతిరుమల మండలంలో టెంపుల్ టూరిజం మరియు ప్రారి శ్రామిక అభివృద్ధి మరియు ఇతర అభివృద్ధి పనులను గురించి ఎమ్మెల్యే సమావేశంలో చర్చించారు.

# 284, 285 బూత్ లలో జరిగిన “సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ” కార్యక్రమం





**జనసముద్రంన్యూస్, జూలై 16:**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని284,285 బూత్ లలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం “సుపరిపాలన లో తొలి అడుగు - ఇంటింటికి టీడీపీ” కార్యక్రమం జరిగింది.
ఈసందర్భంగాకార్యక్రమంలోపాల్గొన్న టీడీపీ నాయకులు బూత్ ల్లోని ప్రజలకు కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధికార్యక్రమాలు,సంక్షేమ పథకాలను వివరించారు. ఆయా బూత్ లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీనాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా సాగుతున్న విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు

**జనసముద్రంన్యూస్, జూలై 16, బిజినేపల్లి :**

నూతనంగా మంజూరైన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులు ముమ్మరంగా సాగుతున్నాయని మండల కాంగ్రెస్ నాయకుడు గోవిందు రామకృష్ణ అన్నారు. మండలంలోని పాలెంలోని ఇండస్ట్రీయల్ పార్కు ఆవరణలో చేపట్టిన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పనులను మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించి మాట్లాడారు. గత ప్రభుత్వం సబ్ స్టేషన్ నిర్మాణం పనులు చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడంతో గుడ్లనర్వ, ఖానాపూర్, లింగసానిపల్లి, కారుకొండ, పాలెం గ్రామాల్లో రైతులు, ప్రజలు విద్యుత్ సరఫరాలో నిత్యం అంతరాయం కల్గి ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు ప్రత్యేక చొరవ చూపి రూ.2.35 కోట్ల నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం



పాలెంలో నూతనం నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ పనులను పరిశీలిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు

చేస్తున్నారని అన్నారు. రెండు నెలలోనే పనులు పూర్తి చేసి విద్యుత్‌సరఫరా చేసేందుకు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లుతెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు మస్కూరి బంగారయ్య, లేట్ల వెంకట్, జయకృష్ణ, ఉదయ్ కుమార్, జగ్గని రామకృష్ణ ఉన్నారు.

# విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ



**జనసముద్రంన్యూస్, జూలై 16, బిజినేపల్లి :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్న నోట్ పుసకాలనువిద్యార్థులకుపంపిణీచేసినట్లుప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తెలిపారు.
మండలంలోని కారుకొండలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల్లోని విద్యార్థులకు మంగళవారం ఉచిత నోట్ పుస్తకాలను అందజేసి ప్రభుత్వం
అందిస్తున్న మద్యాహ్న భోజనం, యూనిఫాం, పుస్తకాలు వంటివాటినిసద్వినియోగంచేసుకొనిబాగాచదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, శ్రీకాంత్, ఇంద్రాణీ ఉన్నారు.

# 16 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు గ్రామ సభలు: యం పి డి ఓ శ్రీనివాసరావు.

**జనసముద్రం న్యూస్, పుల్లల చెరువు జులై 16.**

బంగారు కుటుంబం లో భాగంగా ఈ నెల 16 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు ఉదయం10.30,మధ్యాహ్నం 12గంటలకు అన్ని సచివాలయాల యందు గ్రామసభలు నిర్వహించబడతాయని ఎంపిడివో బండారు.శ్రీనివాసులు తెలిపారు.16 వతేదీ ఉదయం ఎంద్ర పల్లి,మధ్యాహ్నం పెద్ద పీఆర్సీ,17 వ తేదీ ఉదయం కోమరోలు, మధ్యాహ్నం నరాజాముల తండా,18 వ తేదీ ఉదయం మల్లపాలెం,మధ్యాహ్నం రాచకొండ,19 వతేదీ ఉదయం చాపలమడు గు,మధ్యాహ్నం నాయుడుపాలెం,21 వ తేదీ ఉదయంపిడికిటివానిపల్లి,గంగవరం,22 వతేదీ ఉదయం మర్రివేముల,మధ్యాహ్నం శతకొడు,24 వ తేదీ ఉదయం ఇసుకత్రిపురవరం 1,మధ్యాహ్నం ఇసుక త్రిపురవరం 2,25 వ తేదీ ఉదయం పుల్లల చెరువు 1,మధ్యాహ్నం పుల్లల చెరువు 2 సచివాలయాలలో గ్రామ సభలు జరుగుతాయని ఆయన తెలిపారు.

# జగిత్యాల జిల్లా కోరుట్ల పట్నంలో 22 వార్డు అభివృద్ధికి 22వ వార్డ్ ఇంచార్జ్ అర్బాజ్.

## 22వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి అర్బాజ్




( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్ )

కోరుట్ల పట్టణంలోని 22వ వార్డు బిలాల్ పురా రాంనగర్ లో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న రోడ్లనుకోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మున్సిపల్ సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే మరమ్మతుకు తగు చర్యలను చేపట్టి రోడ్లను బాగు చేయించిన 22వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ యువ నాయకుడు అర్బాజ్ అలాగే వార్డులో నెలకొన్నసమస్యలను ప్రజలతో నేరుగా తెలుసుకొని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజలు తెలిపిన సమస్యల పరిష్కారముకై నిరంతరం కృషి చేస్తున్నాడు అవసరమైన చోట నేనున్నానని తన స్వంత నిధులతో రోడ్ల మరమ్మత్తులు చేయిస్తూ వార్డు పేద ప్రజలతో శబాష్ యువ నాయకుడా అని అనిపించుకుంటున్నాడు సందర్భంగా 22వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి అర్బాజ్ మాట్లాడుతూ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సమస్యలా పరిష్కారము దిశగా పరుగేడుతానని వార్డు ప్రజల సమస్యలే నా సమస్యలుగా భావిస్తానని నిజమైన సేవ ఎలా ఉంటుందో నేను చేసి చూపిస్తానని అన్నారు. సందర్భంగా వార్డు ప్రజలు ఫయాజ్,వాసీద్,శైబాజ్, అబ్బాస్,ఇర్ఫాన్,వార్డుప్రజలుతదితరులుపాల్గొన్నారు.

# తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## -మీసాల రాజేష్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (జులై.16)జనసముద్రం న్యూస్

పోచారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మీసాల రాజేష్ మంగళవారం రోజు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన ప్రతి ఉద్యమకారుని ప్రభుత్వం గుర్తించాలి అన్నారు.తెలంగాణ మలిదశ ఉద్యమాలలో రాస్తారోకోలు రైలు రోకోలు లాంటి ఉద్యమాలు చేసి కేసులు పెట్టించుకుని జైలు జీవితాన్ని గడిపిన ప్రతి ఉద్యమకారుడిని ప్రభుత్వం గుర్తించి వారిని ఆదుకొని ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలాన్ని ఇవ్వాలన్నారు.

కాంగ్రెస్ప్రభుత్వంఏర్పడినాకప్రజాపాలనకార్యక్రమం నిర్వహించడం జరిగింది.

అందులోభాగంగాఎవరైతేతెలంగాణ ఉద్యమకారులు ఉద్యమంలో పాల్గొని కేసులపాలై జైలు జీవితాన్ని గడిపారో వాళ్లందర్నీ గుర్తించి మా ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇస్తామని ప్రభుత్వం చెప్పింది ఇచ్చిన మాటకు కట్టుబడి ఉద్యమకారులను ఆదుకోవాలని ఆయన అన్నారు ఎంతోమంది విద్యార్థులు ఉద్యోగస్తులు తెలంగాణ మలి దశ ఉద్యమంలో పోరాడి తమ జీవితాలను త్యాగం చేసి తెలంగాణ సాధించుకున్నారు

మరికొందరు తెలంగాణ ఉద్యమంలో ఉధృతంగా పోరాడి రోగాల బారిన పడినవారు కాళ్లు చేతులు విరగొట్టుకున్న వారు చాలా మంది ఉన్నారు వారందరినీ గుర్తించి ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ మలిదశ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకోవాలని పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మీసాల రాజేష్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసినారు.



మీసాల రాజేష్ పోచారం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ం

# ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## -మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్




మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా
(జులై.16)జనసముద్రం న్యూస్ బోడుప్పల్:

సొంతిల్లు ఉండాలన్న లక్ష్యంతో ప్రతి పేదోడి కలను ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు.బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 12వ డివిజన్లో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్,బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్,బోడుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కార్పొరేటర్ పోగుల నర్సింహ్మారెడ్డి,మాజీ కార్పొరేటర్లతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను పరిశీలించారు.

లబ్ధిదారులు త్వరగా ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం నుంచి చెక్కులను పంపిణీ చేయిస్తానని హామీ ఇచ్చారు.నియోజకవర్గంలో ఇల్లు లేని వారు ఉండకూడదనే లక్ష్యంతో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండేలా ప్రజా ప్రభుత్వం 5 లక్షలు మంజూరు చేస్తుందనిలబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఇది నిరంతర ప్రక్రియని ఇంకా ఎవరైనా అర్హులుఉంటే వారందరికీ ఇండ్లు మంజూరు చేయడానికికృషిచేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు,బోడుప్పల్ నగర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి విశ్వం గుప్తా,బొమ్మక్కళ్యాణ్కుమార్, దానగళ్ళయాదగిరి,జెన్నరాజు,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సిగాచి పరిశ్రమలలో 45 మంది ప్రాణాలు కోల్పోయిన వారికి ఆర్థిక సహాయం కోటి రూపాయలు

## ఇవ్వాలని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతిడిమాండ్

జనసముద్రం న్యూస్ జూలై 16 సూర్యాపేట జిల్లా
హుజూర్నగర్ నియోజకవర్గం

పారిశ్రామిక వివాదాల చట్టం, 1947ఫ్యాక్టరీల చట్టం, 1948కనీస వేతనాల చట్టం, 1948 పకడ్బందీగా అమలు చేయాలి: శీతల రోషపతి.

రాష్ట్రంలో వివిధ పరిశ్రమలలో భద్రత ప్రమాణాలపై ఫ్యాక్టరీస్ డిపార్ట్మెంట్ నిరంతరం తనిఖీలు చేపట్టాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి కోరారు.

పట్టణంలో లో వివిధ రంగాల కార్మికులతో రోషపతి మాట్లాడుతూ సంగారెడ్డిలో సిగాచి పరిశ్రమకు వాడలో45మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయినాయి ఎనిమిది మంది ఆచూకీ లభించలేదు వివిధ ఆస్పత్రిలో 33 మంది చికిత్స పొందుతున్నారు వీరికి ప్రకటించిన ఆర్థిక సహాయం మృతి చెందిన వారికి



కోటి రూపాయలు ప్రమాదంలో గాయపడ్డ వారికి 50 లక్షలు ఇవ్వాలని పారిశ్రామిక విధానాల చట్టం 1947 ఫ్యాక్టరీల చట్టం 1948 కనీస వేతనాల చట్టం 1948 సమాన పనికి సమాన వేతనం చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిమెంటు పరిశ్రమలలో మరియు వివిధ పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా తగు చర్యలు చూడాలని ప్రతి పరిశ్రమ చెకప్ చేయాలని కోరినారు

అలాగే తెలంగాణ రాష్ట్రంలో రాజధాని అయిన హైదరాబాదులో కల్తీకల్లు వల్ల పదిమంది మృతి 34 మంది చికిత్స పొందుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కల్తీ కళ్ళు విక్రయించకుండా నివారించాలని, వివిధ కూలీ పనులు చేసుకొని అలసిపోయిన కార్మికులు కల్లు సేవించిన వారు ప్రాణాల మీదికి వస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సి నాయకులు గుండెబోయిన వెంకన్న యాదవ్ రామయ్య ప్రకాష్ ఆజాద్ ప్రభాకర్ ప్రసాదు సతీష్ వెంకటేశ్వర్లు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ తరహాలోని కంటి శస్త్ర చికిత్సలు

## –డా. శ్రీధర్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, సూపరింటెండెంట్



జనసముద్రం న్యూస్ : జులై 16 (పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి లో 15లక్షల వ్యయంతో జిల్లా కలెక్టర్ ఆర్థిక సహాయం తో ఏర్పాటు చేసిన కంటి శస్త్ర విభాగం సమర్థవంతంగా పని చేస్తుందనీ, సుమారుగా నెలకు 100 - 150 కంటి ఆపరేషన్స్ జరుగుచున్నవి. ఇప్పటి వరకు దాదాపు 1200మందికి డా. సబిహ ,డా. సింధూర లు విజయవంతంగా ఆపరేషన్స్ నిర్వహించారాని తెలిపారు. ఈ ఆపరేషన్ లో మనం కార్పొరేట్ ఆసుపత్రి లో వాడే నాణ్యమైన ఇంపోర్టెడ్ లెన్స్ లను ఉపయోగిస్తున్నామని, జిల్లా కలెక్టర్ సహకారంతో ఇప్పటి నుంచి ఆపరేషన్ అయిన ప్రతి పేషెంట్ కి ఉచితంగ కరెక్షన్ గ్లాస్సెస్ (కళ్ళద్దాలు) ఇవ్వబడినని,ఇట్టి సౌకర్యాన్ని ప్రజలు పెద్ద ఎత్తులో ఉపయోగించుకోవాలని డా. శ్రీధర్, సూపరింటెండెంట్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, పెద్దపల్లి ఒక ప్రకటన లో తెలిపారు.

# బీసీల మహాధర్నాకు మద్దతుగా ధర్నాలో పాల్గొన్న బొక్క జైపాల్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (జులై.16)
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-



హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాచౌక్ వద్ద బీసీల మహాధర్నా కు మద్దతుగా ధర్నాలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,బీబీనగర్ మండల మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు బొక్క జైపాల్ రెడ్డి. వారితోపాటు బీబీనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు,భువనగిరి పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్,ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,భువనగిరి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య,బీబీనగర్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిట్టల అశోక్,మాజీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్ గౌడ్,సీనియర్ నాయకులు గుంటుపల్లి లక్ష్మీనారాయణ, దేవరకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చెలపాక గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి : డివైఎఫ్ఐ కర్నె లాజర్.



ఏటూరునాగారం, జనసముద్రం న్యూస్, జులై 16.

ఏటూరు నాగారం మండలంలోని చల్పాక గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య (డివైఎఫ్ఐ) జిల్లా ఉపాధ్యక్షులు కర్నె లాజర్ కోరడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏటూరునాగారం మండల కేంద్రం నుంచి చల్పక గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించేవారు ఈ మధ్యకాలంలో బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు నిత్యవసర సరుకులు గాని మండల కేంద్రానికి మరియు ఆఫీసుకు సంబంధించిన అవసరాల కోసం రాలేని పరిస్థితిలో ఉన్నారని, ఆయా ప్రజలకు ప్రైవేటు వాహనాలు కూడా లేని పరిస్థితి ఉంది.ప్రభుత్వ అధికారుల స్పందించి చల్పక గ్రామం నుంచి ఏటూరు నాగారం మండలం కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని పేద, మధ్యతరగతి ప్రజలకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో భారత ప్రజాతంత్ర విద్యన సమైక్య యువజన సమైక్య (డివైఎఫ్ఐ ), ప్రజలు అంతా ఏకమై పోరాటాలు చేస్తామని ఈ సందర్భంగా అధికారులకు తెలియజేశారు.

# పల్లె పల్లెకు కాంగ్రెస్ కార్యక్రమం

## కొలిమికుంటలో కాంగ్రెస్ ఇంచార్జిల ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరన

చొప్పదండి(జనసముద్రం న్యూస్):

పల్లె పల్లెకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొలిమికుంటలో గ్రామ ఇంచార్జి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి గ్రామంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించడంతో పాటు చొప్పదండిశాసనసభ్యులుమేడిపల్లి సత్యం నాయకత్వంలో అవినీతి లేని పరిపాలన అందిస్తున్నామన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ



అధ్యక్షుడు చందు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం నాయకులు ముద్దసాని రంగన్న, ముద్దం తిరుపతి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, వల్లాల కృష్ణహరి, మునిగాల సుధాకర్ గౌడ్, మునిగాల చందు, నూనె శేఖర్, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, తోడేటి డేవిడ్, ఆకుల సురేష్, గుంటి స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో ఫార్మా. లా కాలేజీ ఏర్పాటు చేయాలనేది

## తన చిరకాల కోరిక. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



జనసముద్రం న్యూస్ జూలై 16 నల్గొండ జిల్లా

జిల్లా అభివృద్ధిపై కోమటిరెడ్డి సమీక్ష నిర్వహించారు ఫార్మా లా కాలేజీ ఏర్పాటు చేయాలని తన చిరకాల కోరిక అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు నల్గొండ జిల్లాలోనివిద్యావ్యవస్థ. అభివృద్ధిపై ఆయన సమీక్షించారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ. కాలేజీ. స్కూల్ ఎడ్యుకేషన్ పై అధికారులతో చర్చించారు. విద్యాశాఖ సెక్రటరీ యోగితా రాణా. ఉన్నత విద్యా కమిషనర్ దేవసేన. వీసీ అల్తాఫ్ హుస్సేన్. రిజిస్టర్ రవి పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి. కలెక్టర్ ఇలా త్రీపాఠి

జనసముద్రం న్యూస్ జులై 16 నల్గొండ జిల్లా. గుర్రంపాడు

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు కస్తూరిబా గాంధీ.రెసిడెన్షియల్.పాఠశాలలుసంక్షేమహాస్టళ్ల.సాధారణ పాఠశాలల్లోవిద్యార్థులకుఅందిస్తున్న భోజనం విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు కలెక్టర్ ఇలా త్రిపాఠి గుర్రంపోడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. వంటగదిని. డైనింగ్. తరగతి గదులను. పాఠశాల పరిసరాలను పరిశీలించారు



# అనారోగ్యంతో హుజురాబాద్ బి జె వై ఎం మండల అధ్యక్షుడు తల్లి మృతి



జనసముద్రం న్యూస్ జూలై 16 హుజురాబాద్

హుజురాబాద్ బి జె వై ఎం మండల అధ్యక్షులు నరెడ్ల చైతన్యరెడ్డి తల్లిసరోజన దేవి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. హుజురాబాద్ మండలం పెద్దపాపయ్య పల్లె గ్రామానికి చెందిన నరెడ్ల సరోజన దేవి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. సరోజన దేవి మృతి పట్ల బిజెపి నాయకులు సంతాపం తెలిపారు..

# అంబులెన్స్ డ్రైవర్లకు ట్రాఫిక్ కౌన్సిలింగ్

## -ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై చర్యలు తప్పవన్న ఏసీపీ

జనసముద్రం న్యూస్ కరీంనగర్ జులై 16



కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారిపై అంబులెన్స్‌లను నిర్దిష్ట స్థలాలకాకుండా అడ్డదిడ్డంగా నిలిపేయడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి ఆందోళన వ్యక్తం చేశారు.

మంగళవారం ఆసుపత్రి పరిసరాల్లో ఆగిపోయిన అంబులెన్స్‌ల డ్రైవర్లకు ఏసీపీ స్వయంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కరీం, ఇన్‌స్పెక్టర్ రమేష్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ....”అంబులెన్స్‌లు అత్యవసర సేవల కోసం ఉపయోగించబడే వాహనాలు. అయినప్పటికీ ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే ఇతర వాహనదారులకు అసౌకర్యం కలుగుతుంది. ప్రయాణికులను ఎక్కించేందుకు లేదా దించేందుకు మాత్రమే రోడ్డు పక్కన ఆగాలి. రహదారిపై వరుసగా నిలిపితే ట్రాఫిక్ జామ్ ఏర్పడే ప్రమాదం ఉంది,” అని తెలిపారు.

అలాగే, పోలీసు విభాగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కొన్ని అంబులెన్స్‌లను తనిఖీ చేసింది. వాటిలో అవసరమైన వైద్య సామాగ్రి, ఫస్ట్ ఎయిడ్ కిట్ లభిస్తున్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు.

భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు మరింత చురుకుగా కొనసాగుతాయని, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ స్పష్టం చేశారు.

అంతేకాకుండా డ్రైవర్లు ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచుకుని బాధ్యతతో నడవాలని సూచించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram